కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
విలేఖరులు కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 300 విశాఖపట్నం, 16 సెప్టెంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఒకేసారి 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించిన సీఎం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను సీఎం జగన్ ప్రారంభించారు. విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని తన చేతుల మీదుగా ప్రారంభించిన సీఎం.. అనంతరం వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. అంతేకాకుండా విజయనగరం మెడికల్ కాలేజీలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కాలేజీ భవనంలోని వివిధ విభాగాలకు సంబంధించిన గదులను పరిశీలించి ట్రీట్‌మెంట్‌కు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సీఎం జగన్ ముఖాముఖి నిర్వహించారు.

మన ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీల కోసం రూ. 8,480 కోట్లు వెచ్చిస్తుంది: సీఎం

స్వాతంత్ర్యం వచ్చాక మన ఏపీలో కేవలం 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, ఈ నాలుగేళ్లలో మన ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించేందుకు ప్రణాళిక చేశామని, అందుకోసం

(మిగతా 2లో)

సాంకేతిక ప్రగతి నూతన అవకాశాలకు మార్గాలను చూపుతుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సాంకేతిక ప్రగతి నూతన అవకాశాలను సృష్టించే మార్గాలను చూపుతోందని ఏయు ఉపకులపతి ఆచార్య పీ. వి. జి. డి. ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఇంజనీర్స్ డే ని పురస్కరించుకొని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన యాక్సిస్ 23 సింపోజియంని ఆయన ప్రారంభించారు. ఈ పీసీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అవకాశాల తలుపులు తెరుచుకుంటున్నాయని పీటిని అందుకోవాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉందన్నారు. సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. సమాజ సమస్యలకు పరిష్కారాలను చూపేది ఇంజనీర్లు అని అన్నారు. భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా నేటి తరం పనిచేయాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. నేటి సమాజంలో ప్రతి అంశం.. ఇంజనీరింగ్‌తో ముడిపడి ఉందనే వాస్తవాన్ని మనందరం గమనించాలని సూచించారు. భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళిక, నిబద్ధత చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. మార్పుకి మూలాలుగా యువతరం నిలుస్తారని ఆయన చెప్పారు. సృజనాత్మకంగా

(మిగతా 2లో)

జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం.దివాన్ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విశాఖ జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం.దివాన్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇంద్ర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. లేఅవుట్ లో మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయుటకు అవసరమైన సిమెంటు, ఇసుక, బరన్ తదితర నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని, సంబంధిత శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. లేఅవుట్ లలో ఇంకుడు గుంతలు నిర్మించాలని పేర్కొన్నారు. లబ్ధిదారులందరికీ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయాలని అన్నారు. ప్రతి జగనన్న లేఔట్ కాలనీలో ముఖ ద్వార ఆర్చును త్వరత గతిన నిర్మించాలని అన్నారు. లేఔట్లలో ప్రత్యేక ర్తద్ద పహించి డ్రైనేజీ, రోడ్లు, సీటి సదుపాయం మొదలు మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. గుత్తేదారులకు ఎటువంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని, వాటిని పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్మాణ గుత్తేదారులు ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి, ఇళ్ల నిర్మాణ దశలను మెరుగు పరచాలని అన్నారు. వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు శ్రద్ధతో పని చేయాలని, స్పేజ్ అప్లేషన్ పనులు క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ పీడి శ్రీనివాసరావు, వి.ఎం.ఆర్.డి.ఏ ఎస్.ఈ భవాని ప్రసాద్, ఈపీడిసిఎల్ ఎస్.ఈ ఎల్ మహేందర్ నాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, ఏఈలు, డీలు, వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌చే గ్రీవెన్స్ నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., తమ కార్యాలయం నందు నగర పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు.

నగర ఎల్ & ఓ, ట్రాఫిక్, క్రైమ్, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది కాళా పరముగా ఉన్న తమ సమస్యలను నేరుగా సీ.పీకి వినతులగా ఇచ్చేందుకు ప్రతీ నెలా మూడవ శుక్రవారం ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుంది. సమస్యలు ఉన్న సిబ్బంది నిర్దేశించిన సమయంలో నగర కమిషనర్ కార్యాలయానకు వచ్చి సీ.పీకి తమ వినతులు తెలియజేయవచ్చు. శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్య క్రమంలో తొమ్మిది మంది సిబ్బంది తమ వినతులను సీ.పీకి తెలియపరిచారు. ప్రమోషన్లకు సంబంధించిన , డిప్యూటేషన్ నుండి వచ్చిన కొందరు ఇంక్రిమెంట్లకు సంబంధించిన క్వార్టర్స్ రద్దు చేసి హెచ్.ఆర్.ఏ మంజూరుకు సంబంధించిన వినతులు అందజేశారు, సీ.పీ వినతులను పరిశీలించి అవసరమైన వాటికి వెంటనే పరిష్కరించవలసినవిగా సంబంధిత సిబ్బందిని అదేశించారు.

నేడు కేంద్రమంత్రి చౌహాన్ రాక

విజయవాడ, (పీఐబీ): కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి దేవు సిన్హా చౌహాన్ శనివారం ఉదయం 8.15 నిమిషాలకు ఢిల్లీ నుండి విమానంలో వస్తారు. కైలాసపురం పోర్టు క్వార్టర్స్ వద్ద గల శలిగ్రామపురం సాగరమాల కన్వెన్షన్లలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభిస్తారు. దేశంలోని వివిధ కార్పెంటరీ వృత్తులలో జీవిస్తున్న వారికి సహాయం అందించే ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు లక్షమంది కార్పెంటర్లకు సహాయం లభిస్తుంది. దేశవ్యాప్తంగా 13వేల కోట్ల రూపాయలతో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని 17వ తేదీ ఆదివారం విశ్వకర్మ జయంతి సందర్భంగా భారత ప్రధాని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్జిబీ సెంటర్, ద్వారకా, న్యూఢిల్లీలో ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారు. హస్తకళలను ప్రతిబింబించే భారత సాంప్రదాయ చేతివృత్తుల వారందరికీ ఈ పథకం వర్తిస్తుంది. యువతరానికి ఈ పథకం ద్వారా శిక్షణ ఇస్తారు. వీరికి గుర్తింపుకార్డు, అధునిక పరికరాలతో పనిచేసేలా నైపుణ్య శిక్షణ పెంపుదల, పనిముట్లు, 15వేల రూపాయల ప్రోత్సాహం, ఎటువంటి తాకట్టు అవసరం లేకుండా తొలిదఫా ఒక లక్ష రూపాయల నుండి రెండవ దఫా రెండులక్షల రూపాయల వరకు కేవలం 5శాతం వడ్డీతో రుణం అందిస్తూ మార్కెటింగ్ మద్దతు కూడా ఇస్తారు.

ప్రభుత్వంచే గుర్తించబడిన 18 రకాల చేతి వృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుంది.

1. కార్పెంటర్ 2. పడవల తయారీ 3. ఆర్మోరర్ 4. కమ్మరి 5. సుత్తి మరియు పనిముట్లు తయారీ 6. తాళాల తయారీ 7. బంగారం పనివారు 8. కుండలు తయారు చేసేవారు 9. శిల్పి మరియు రాళ్ళ కొట్టేవారు 10. బూట్లు మరియు చెప్పులు తయారు చేసేవారు 11. తాపీ మేస్త్రీలు 12. బుట్టలు, చాపలు, చీపుర్లు, కొబ్బరి పీచు ఉత్పత్తులు చేసేవారు 13. బొమ్మలు మరియు ఆటవస్తువులు సాంప్రదాయబద్ధమైనవి చేసేవారు 14. క్షురకులు 15. దండలు తయారు చేసేవారు 16. బట్టలు ఉతికేవారు 17. దైలర్లు 18. చేపలు వేటాడే వలలు తయారు చేసేవారికి ఈ పథకం వర్తిస్తుంది.

ఇస్రో మరో కీలక విన్యాసం

నాలుగో భూ కక్ష్య పెంపు విజయవంతం



బెంగళూరు: సూర్యుడి రహస్యాలను చేధించేదుకు చేపట్టిన ఆదిత్య-ఎల్1 లక్ష్యం దిశగా సాగుతోంది. ఆదిత్య ఎల్-1 ఉపగ్రహానికి నాలుగోసారి భూకక్ష్య పెంపు విన్యాసాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టింది..

బెంగళూరులోని టెలిమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ ద్వారా ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది.

మారిషస్, పోర్ట్‌బ్లెయిర్‌లోని ఇస్రో గ్రౌండ్

(మిగతా 2లో)

చంద్రబాబు మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా

విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. విచారణను ఈ నెల 19కి వాయిదా వేస్తూ విజయవాడ అనిశా కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అంతలోపు కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉండటాన్ని న్యాయమూర్తి ప్రస్తావించారు. మధ్యంతరబెయిల్‌పై విచారిస్తే క్వాష్ పిటిషన్‌పై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు.

ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్‌ఎస్‌డీసీ) నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయనే

(మిగతా 2లో)

BRINGING INTELLECTUAL AND NEO DEVELOPMENT SOCIETY FOR RURAL WOMEN
BINDU
BINDU
WOMEN
ENTREPRENEURS SOCIETY
Conducting
MEGA LOAN MELA & EXPO
Loan Mela Benefits
• State and Central Subsidy Schemes
• Stand up India, Mudra Business Loans
• SC/ST Special Schemes
• MSME Loans
We are providing Bank Willing
Expo Benefits
• Networking
• 1000 Entrepreneurs Walk-Ins
• Business Promotion & Sales
Hurry up Reserve your stalls
For Stalls bookings
Hima Bindu : 901 4444 649
Date: 30th September '2023
Place: Vuda Childrens Arena, Siripuram, Visakhapatnam

టిడ్కో లబ్ధిదారులకు డబ్బు చెల్లింపులో ఆలస్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

అధికారులు నిర్లక్ష్య వైఖరితో ప్రజలకు ఇబ్బందులు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మంజూరు కాబడిని టిడ్కో గృహల లబ్ధిదారులకు వారు కట్టిన డిపాజిట్ నగదును ఇప్పటివరకు తిరిగి చెల్లించకపోవడంపై ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తాను మినిష్టర్తో మాట్లాడి నిధులను విడుదల చేయిపించానని, ఇప్పటివరకు లబ్ధిదారులకు తిరిగి ఇవ్వకపోవడం ఏమిటని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వీడకపోతే తాను తీసుకోబోయే నిర్ణయం కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. శుక్రవారం నాడు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గతంలో వైఎస్సార్ ఆసరా పథకంలో 17 గ్రూపులకు సంబంధించిన రూ. 68.80లలక్షల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని భావించిన ముఖ్యమంత్రి మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. పొదుపు సంఘాల అక్కాచెల్లెళ్లకు బాసటగా నిలిచేందుకు వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి,డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, కమిషనర్ కొండలరావు, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు,రాపేటి సంతోష్,తుంపాల శ్రీనివాస్, కిరణ్,మున్సిపల్ డిఈ వీరయ్య, మేనేజర్ ప్రభాకర్, టిపిఓ శ్రీలక్ష్మి, మెప్మా సి ఎమ్ ఎమ్ పద్మావతి,కో-అప్షన్ దూది నరసింహమూర్తి, వైసిపి నాయకులు పిల్లా త్రినాథ్(డాక్టర్) గంధం శివ, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కొరకే ప్రజాదర్బార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని జామియా మసీదు, ఏ.వి.ఎన్ కాలేజ్ దగ్గర లో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ గారులి ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజాదర్బార్ లో అనేక మంది ప్రజలు విచ్చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్ కి ప్రజలు విశేష ఆదరణ లభిస్తోంది.

ప్రజలు ఇల్లు స్థలాలు హామీ పత్రాలు ఇచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఇళ్ల స్థలాల రానివారికోసం మూడవ దఫా లో మంజూరు చేయాలనీ,

వైస్సార్సీపీ నాయకులకు ఎస్ఎన్ పురంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు మంజూరుకొరకు జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు.

39వార్డ్ కన్వినర్బెల్ట్ ఏరియాలో నివసించే 1 1/2 నెలల బాబు ఉయ్యాలనుండి జారిపడటం వలన కోమా లో కిమ్స్ ఐకాన్ లో ట్రీట్మెంట్ జరుగుతుందని 6.6లక్షలవరకు ఖర్చు అయిందని తమవద్ద ఇక డబ్బులు కట్టే స్థోమత లేదని హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి లక్ష రూపాయలు బిల్ కన్సెషన్ ఏర్పాటు చేసారు.

ముఖ్యంగా నూతనంగా పెన్షన్స్ మంజూరు అయినా కారణంగా కొంతమంది లబ్ధిదారులు వచ్చి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షన్స్ కొరకు, వినతి పత్రాలు సమర్పించారు.

కొంతమంది వైస్సార్సీపీ కార్యకర్తలు హుద్ హుద్ హౌసెస్ కావాలని వినతి పత్రాలు సమర్పించారు .

ముస్లింల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముస్లిం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లిం లు వచ్చి తమ తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఆయా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే గతవారం ముస్లిం ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలు శత శాతం పరిష్కారమైనది.. లేనిది ఆరా తీశారు.

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు ఎస్కెఎంఎల్ చైర్మన్ కొల్లి సింహాచలం, వార్డ్ ప్రెసిడెంట్స్ మాణిక్యాల రావు, నొల్లు పోతుస్వామి, ఎస్కెఎంఎల్ ట్రస్టీ బెహరా వెంకటరత్నం, మీసాల అశోక్, ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ వడ్డాది దిలీప్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆదివిష్ణు, బోణి దేవా, బొగ్గు శ్యామ్, కాసారపు వాసు, వెంకటలక్ష్మి, బాబ్జి,

దశమంతుల చిన్ని, బాబుల్ శ్రీను, గోవింద్, సంతోష్, నీరజ్, అరుగుల రాజు, సాగర్, వేణు, శ్యామ్, సురేష్, రామరాజు, వాసు, అచ్యుత్, ధనరాజు, ముస్లిం నాయకులు రఫీ, వైస్సార్సీపీ కార్యకర్తలు, సచివాలయం కన్వినర్స్, గృహశారదులు తదితరులు హాజరయ్యారు.

కొత్త కోచ్ కేర్ సెంటర్‌ను తనిఖీ చేసిన డీఆర్ఎం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్టెయిర్ డివిజన్ శ్రీ సౌరభ్ ప్రసాద్ శుక్రవారం విశాఖపట్నంలోని మర్రిపాలెంలోని న్యూ కోచ్ కేర్ సెంటర్‌లో సీనియర్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. పరిశుభ్రత, కోచ్ నిర్వహణ సమస్యలు మరియు భద్రతా జాగ్రత్తలపై దృష్టి సారించి, ప్రయాణీకుల సౌకర్యాన్ని సమీక్షించడానికి మరియు మెరుగుపరచడానికి డివిజనల్ రైల్వే మేనేజర్ కోచ్ డిపోను తనిఖీ చేశారు.

దీనికి సంబంధించి డిఆర్ఎం ఎన్‌సిసిలో వివిధ రేక్‌లు, నిర్వహణ పద్ధతులు, సౌకర్యాలు తదితరాలను పరిశీలించారు. డీఆర్ఎం వందేభారత్ రేక్ నిర్వహణను సమీక్షించారు, కోచ్‌లను తనిఖీ చేశారు మరియు సేవలను మెరుగుపరచడానికి కస్టమర్ ఫీడ్‌బ్యాక్ విశ్లేషణ ఆధారంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

కోచ్‌ల నిర్వహణ, క్లీనింగ్, లోపాలు, దృష్టి సారించాల్సిన అంశాలు, వివిధ శాఖల నుంచి అవసరమైన సహకారం, రైలు వినియోగదారులకు అవసరమైన అవగాహన తదితరాలను తనిఖీ చేయడం తనిఖీలో ప్రధాన అంశం. డీఆర్ఎం కూడా ఎల్‌హెచ్‌బి కోచ్‌ల నిర్వహణ కార్యకలాపాలపై దృష్టి సారించింది, గేర్ భాగాలు మరియు తెగుళ్లు & కీటకాల నియంత్రణ చర్యలలో ఉద్భవించే / ముగించే రేక్‌ల కింద. ఈ తనిఖీలో ఆయనతోపాటు సీనియర్ కోచ్ డిపో ఆఫీసర్ శ్రీ ప్రవీణ్ భాటి, ఇతర అధికారులు ఉన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా బెంగళూరులో ఐటీ ఉద్యోగుల ఆందోళన

బెంగళూరు: తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ బెంగళూరులో ఐటీ ఉద్యోగులు నిరసనకు దిగారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఫ్రీడమ్ పార్కులో వారంతా ఆందోళన చేపట్టారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలతో హోరెత్తించారు. 'సైకో పోవాలి.. సైకిల్ రావాలి', 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు. వర్షంలో తడుస్తూనే ఉద్యోగులు ఆందోళన కొనసాగించారు.

చంద్రబాబుకు మద్దతుగా తెలుగు సంఘాల ఆధ్వర్యంలో బెంగళూరు జయనగర్ కాలనీలోని వినాయకుడి ఆలయంలో పూజలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం భారీ ర్యాలీ చేపట్టారు. దీంతో ర్యాలీకి అనుమతి లేదంటూ వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పంచాంగం

శనివారం 16-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

తిథి : శు. పాడ్యమి 07.44
నక్షత్రం : ఉత్తర ఉ. 07.27
వర్జ్యం : సా. 04.33 ల 06.17

స్వచ్ఛ ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కు తరలిరండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్ ఈనెల 17వ తేదీ ఆదివారం ఉదయం గం. 6.30ని. నుండి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 లో నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొనాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ప్రఖ్యాత ఒలంపిక్ వెయిట్ లిఫ్టర్ విజేత కరణం మల్లేశ్వరి పాల్గొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రుషికొండ ప్రాంతంలో క్లీనింగ్ డ్రైవ్, సాంస్కృతి కార్యక్రమాలు, కైలాసగిరి ప్రాంతంలో క్లీనింగ్ డ్రైవ్ తో పాటు మానవహారం, ఆర్కే బీచ్ లో బీచ్ క్లీనింగ్, సౌండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్, ఇకో - వైజాగ్ ఆర్ట్ ఎగ్జిబిషన్, వివంఆర్డిఏ స్మార్ట్ సిటీ పార్కులో పారిశుద్ధ్య నిర్వహణ, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. అందుకు నగర ప్రజలు ఆయా ప్రాంతాలలో 17వ తేదీ ఆదివారం గం 6.30ని?? పాల్గొని ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

మాదాపూర్ డ్రగ్స్ కేసు: ఏ29 నిందితుడైన నటుడు నవదీప్‌కు త్వరలో నోటీసులు?

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన మాదాపూర్ డ్రగ్స్ కేసులో అరెస్టైన ముగ్గురు నైజీరియన్లు సహా ఎనిమిది మందిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి ఈ నెల 27వ తేదీ వరకు రిమాండ్ విధించింది. నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అగస్ట్ 31న వెంకటరత్నాకర్ రెడ్డి, బాలాజీ, మురళీ ఇచ్చిన సమాచారం ఆధారంగా మెహిదీపట్నం బస్టాప్‌లో ముగ్గురు నైజీరియన్లను అరెస్ట్ చేశారు. వారి నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.

మరోవైపు ఈ డ్రగ్స్ కేసులో నటుడు నవదీప్ ఉన్నట్లుగా వార్తలు వచ్చాయి. ఈ మేరకు పోలీసు రిమాండ్ రిపోర్టులో పరారీలో ఉన్నట్లు తెలిపారు. నవదీప్‌తో పాటు మోడల్ శ్వేత సహా పదిహేడు మంది పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నవదీప్‌ను ఏ29 నిందితుడిగా పేర్కొన్నారు. అతనికి ఈ రోజు పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. డ్రగ్స్ కేసులో ఓ సినిమా ప్రొడ్యూసర్ కూడా ఉన్నాడని తెలుస్తోంది.

(మొదటి పేజీ తరువాయిలు)

ఒకేసారి 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించిన సీఎం

రూ. 8,480 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఐదు కాలేజీలు ప్రారంభించటం సంతోషంగా ఉందని, వచ్చే ఏడాది మరో 5 కాలేజీలను ప్రారంభిస్తామని, ఆ మరుసటి ఏడాది మరో 7 కాలేజీలు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్‌గోల ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్నది తన అభిలాష అని అందుకు అనుగుణంగా పని చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు ఉన్న మెడికల్ కాలేజీలలో 2,185 సిట్లు ఉన్నాయని, కొత్త కాలేజీల రాకతో 4,735కి సీట్ల సంఖ్య చేరిందని సీఎం తెలిపారు. అంతేకాకుండా మలో18 నర్సింగ్ కాలేజీలను కూడా అందుబాటుకి తీసుకువస్తున్నట్లు సీఎం వెల్లడించారు. అంతేకాకుండా ఈ కాలేజీల ద్వారా పీజీ మెడికల్ సీట్ల సంఖ్యను నాలుగేళ్లలో 966 నుంచి 1,767కి పెంచామని తెలిపారు. మన విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలను మెరుగుపరిచేందుకే పని చేస్తున్నామని ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఈ సమాజంలో ఒక మంచి డాక్టర్ గా గుర్తింపు తెచ్చుకుని సేవ చేయాలనే తన ఆకాంక్షను తెలిపారు.

ఈ నాలుగేళ్లలో వైద్య రంగంలో విప్లవాత్మకమార్పులు తీసుకువచ్చాం

నాలుగేళ్లలో ఏకంగా దాదాపు 53 వేలకు పైగా వైద్య పోస్టుల భర్తీ చేశామని సీఎం పేర్కొన్నారు. ఎప్పటి ఖాళీలు అప్పుడే యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపడుతున్నామని ఇందుకోసమే ప్రత్యేకంగా రిక్రూట్‌మెంట్ బోర్డ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.16,852 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలు, వివిధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంతో పాటు నాడు%--%నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రులకు జవసత్వాయిలు చేసినట్లు సీఎం చెప్పారు. గ్రామాల్లో 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు చేశామని, 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులతో సొంత ఊళ్లలోనే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. దేశంలోనే తొలిసారిగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్న ప్రభుత్వం మనదే అని అన్నారు. నెలకు రెండుసార్లు గ్రామాలకు పీహెచ్‌సీ వైద్యులు వెళ్తారని దీని ద్వారా రానున్న 6 నెలల్లో పేదలకు మంచి వైద్యం అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మారతామని అన్నారు. గ్రామస్థాయిలో ఆశా వర్కర్ల ద్వారా సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాలు కలిగిన మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నమని, టీడీపీ హయాంలో నిర్వీర్యమైన ఆరోగ్యశ్రీ బలోపేతం చేశాని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్లు 1,059 నుంచి ఏకంగా 3,257కి పెంచామన్నారు. 40 లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం కోసం రూ.8 వేల కోట్ల వెచ్చించామని చెప్పారు. తాజాగా ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి పేద వాడికి రూ.1 ఖర్చు లేకుండా పరీక్షలు చేసి చికిత్స అందిస్తామని తెలిపారు. గతంలో జగనన్న సురక్ష ద్వారా 93 లక్షల డాక్యుమెంట్స్ ఇచ్చామని పేదల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరాతో విశ్రాంతి సమయంలో జీవన భృతి చెల్లిస్తున్నామని, ఇప్పటివరకూ 17.25 లక్షల మందికి రూ.1,074.69 కోట్లు ప్రభుత్వం అందించిందని అన్నారు. 108, 104 వాహనాలు సంఖ్యను కూడా పెంచినట్లు వెల్లడించారు.

సాంకేతిక ప్రగతి నూతన అవకాశాలకు మార్గాలను చూపుతుంది

పనిచేస్తూ. ఆవిష్కరణలు జరిపే మనసు కలిగి ఉంటే నేడు విజయం సాధించడం ఎంతో సులభం అని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించాలనే బలమైన ఆకాంక్తోతో ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్ తరాలకు నేటి తరం రోల్ మోడల్స్ గా మారాల్సిన అవసరాన్ని వివరించారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి వ్యక్తులు మీ నుంచి తయారు కావాలని దీనికి ఎంతో శ్రమ ఓర్పు అవసరమన్నారు. నవ్య ఆలోచనలతో వచ్చే.. యువతకు అవసరమైన అవకాశాలను, మార్గదర్శకాన్ని కల్పించడానికి ఏయూ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. ఏ యూ లో ప్రస్తుతం ఉన్న 250కు పైగా భవనాల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను ఏయూ కి చెందిన సివిల్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్.. విద్యార్థులకు అప్పగించే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ముగ్గురు విద్యార్థులకి ఒక భవనం కేటాయించి భవనానికి అవసరమైన మరమ్మత్తులు, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారి సూచనలను స్వీకరించి కాలానగుణంగా భవనాలను పటిష్టంగా ఉంచడానికి అవసరమైన మరమ్మతులు చేపట్టడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టులో పని చేసిన విద్యార్థులకు ఇంటెర్న్ షిప్ సర్టిఫికెట్ తో పాటు ఉపకార వేతనాలను కూడా అందించే ఆలోచన ఉందన్నారు. ప్రతి విద్యార్థి విశ్వవిద్యాలయం నాది అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. తొలినాళ్ళలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కరికులం రూపకల్పనలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. విద్యార్థులు తమ శక్తిని, కాలాన్ని, మేదస్సును సమాజానికి ఉపయుక్తంగా నిలపాలని సూచించారు.

ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి కుమార్ రాజా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.కుమార్ రాజా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో ఏయూ ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు. కష్టపడే తత్వం, నైతిక విలువలు కలిస్తే అభివృద్ధి భారతావని సాకారం అవుతుంది అన్నారు. మహాభారతం, రామాయణ కాలం నుంచి నిర్మాణాలకు భారతదేశంలో ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత ఉన్నాయని చెప్పారు. ఏయూ పూర్వ విద్యార్థి జీఎం రావు మౌలిక వసతుల కల్పన రంగంలో ఎంతో ఉన్నతంగా ఎదిగారని ఇటీవల ఆయన ఏయూ లో అందించిన ప్రసంగాన్ని విద్యార్థులకు వినిపించారు. అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ ఇటీవల ఏయు ను సందర్శించిన సందర్భంలో చేసిన ప్రసంగాన్ని విద్యార్థులకు వినిపించి వారిలో స్ఫూర్తిని రేకెత్తించారు.

కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణరావు కన్వీనర్ ఆచార్య సి.ఎన్.వి. సత్యనారాయణరెడ్డి, స్టూడెంట్ కోఆర్డినేటర్ పి సాత్విక తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కుమార్ రాజా, పి. విష్ణుకుమార్ రాజులు సహకారంతో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా తీర్చిదిద్దిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇస్రో మరో కీలక విన్యాసం

స్టేషన్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాయి. ఈ విన్యాసంతో ఆదిత్య-ఎల్1 ఉపగ్రహం 256కెఎం ఎక్స్ 121973 కెఎం కక్ష్యలోకి ప్రవేశించింది. తదుపరి కక్ష్య పెంపు విన్యాసాన్ని ఈ నెల 19న చేపట్టనున్నారు. 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని ఎల్-1 పాయింట్‌ను చేరుకోవాలంటే ఆదిత్య ఎల్-1కు నాలుగు నెలలు పడుతుంది..

చంద్రబాబు మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా

ఆరోపణలతో సీఐడీ తనపై నమోదుచేసిన కేసులో బెయిలు మంజూరుచేయాలని కోరుతూ తెదేపా అధినేత చంద్రబాబు గురువారం విజయవాడ అనిశా (ఏసీబీ) కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తన పాత్రపై ప్రాథమిక ఆధారాలు లేకపోయినా సీఐడీ కేసు నమోదు చేసిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ ఇచ్చిన ఫిర్యాదులో నా పేరు లేదు. కేసులో నా పేరు ఎప్పుడు చేర్చారో కనీసం చెప్పలేదు. ఏ ఆధారాలతో నన్ను నిందితుడిగా చేర్చారో చెప్పేందుకు సీఐడీ వద్ద ప్రాథమిక వివరాలు లేవు. రాజకీయ ప్రతీకారంతో దురుద్దేశపూర్వకంగా నన్ను ఈ కేసులోకి లాగారు. ముఖ్యమంత్రి ప్రోద్బలంతో నన్ను ఇరికించారు. ఈ అంశాల్ని పరిగణనలోకి తీసుకొని బెయిలు మంజూరుచేయండి. ప్రధాన వ్యాజ్యాన్ని తేల్చేలోపు.. మధ్యంతర బెయిలు ఇవ్వండి' అని పిటిషన్లో కోరారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన అనిశా కోర్టు విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

విశాఖ సమాచారమ్

శనివారం 16-09-2023

గ్రామాలలో సంస్కృతి

భారతదేశం అత్యధికంగా గ్రామాలతో కూడుకొని ఉంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో గల గ్రామాలలో ఆధ్యాత్మిక సంస్కృతి ప్రధానపాత్ర పోషిస్తుంది. వేదాలలో చెప్పబడినట్లుగా వివిధ నామధేయాలుగల దేవతలు ఏ విధంగా సత్‌ప్రవర్తన ద్వారా ఆదర్శంగా నిలిచారో వారికి సంబంధించిన పండుగలను గ్రామస్థులంతా ఒక్కటై జరుపుతూ పరస్పరం ప్రేమాభిమానాలు పంచుతూ ఐక్యతను పెంపొందిస్తున్నారు. ఉగాది, వినాయకచవితి, దసరా, దీపావళి, సంక్రాంతి వంటి ముఖ్యమైన పండుగలతో బాటు వివిధ గ్రామదేవతల పండుగలు గ్రామీణుల జీవితాలలో అంతర్భాగమయ్యాయి. సాంప్రదాయ గ్రామీణ పండుగలలో జరిగే కార్యక్రమాలకు, జనజీవనంలోని వివిధ సందర్భాలకు అనేక సంబంధాలు ఉన్నాయి. ఉదాహరణకు కొత్త సంవత్సరంలో రైతులు పంటలు చేతికివచ్చి, నగదు రూపంగా మార్చుకొని ఆనందంగా ఉన్న సందర్భంలో సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడాన్ని సంక్రాంతి పండుగగా జరుపుకుంటున్నారు. రైతులు, రైతు కూలీలు, పంటలను అనుభవించే ఇతరత్రా వృత్తులవారు ఈ పండుగలో అనేక రకాల వస్తువులను, బహుమతులను ఇచ్చి పుచ్చుకుంటూ తమతమ ఆనందాలను ప్రకటిస్తూ ఉంటారు. తమతో అనుబంధంగా పనిచేసే వారందరికీ మిఠాయిలు, నూతన వస్త్రాలు అందించడం ఆనవాయితీ. అక్కడ నుండి మళ్లీ మామూలు రోజు వారీ జీవితంలో ప్రవేశించిన తరువాత చైత్రమాసంలో ఉగాది పండుగ వస్తుంది. దీనిని తెలుగు సంవత్సరాదిగా గుర్తించి ఆరోజు కూడా గ్రామాలలో వేడుక జరుపుకుంటారు. జీవితంలోని వివిధ అనుభూతులను ప్రతిబింబించే ఉప్పు, పులుపు, తీపి, వగరు, చేదు మరియు కారం అనే రుచులను మేళవించి ఉగాది పచ్చడిని తయారు చేసి దాని ప్రాశస్త్యాన్ని పెద్దలు పిల్లలకు వివరిస్తూ జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను గురించి అవగాహన కల్గిస్తారు. కొత్త సంవత్సరంలో లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రతీఒక్కరూ జీవితంలో ముందడుగులు వేస్తారు. అక్కడ నుండి తొమ్మిది రోజులలోనే శ్రీరామనవమి పండుగ వస్తుంది. మర్యాదా పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడు పితృవాక్య పరిపాలకుడుగా, ఏకపత్నీ వ్రతుడుగా, ధీరోదాత్తుడుగా ఎలాంటి ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపాడో అందరూ తెలుసుకునేందుకు శ్రీరామనవమి పండుగను తొమ్మిదిరోజుల పాటు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గ్రామస్థులంతా చందాలు వేసుకొని కళాకారులను రప్పించి వారిచే వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు చేయిస్తారు. అన్నదానాలు, ఇతర రకాల దాన ధర్మాలు జరిపి బీదలను, బడుగులను సంతోషపరుస్తారు. శ్రీరామనవమికి రామకళ్యాణం జరిపి ప్రజలందరికీ నానబెట్టిన పెసరపప్పు, మిరియాలతో కూడిన బెల్లంపానకం అందిస్తారు. ఈ రెండూ ప్రసాదాలు ప్రతీవారికి ఎంతో శక్తిని కల్గిస్తాయని వేసవికాలంలో ఇవి తరచుగా స్వీకరించాలని పండితులు వివరిస్తారు. ఆగస్టు లేదా సెప్టెంబరు నెలల్లో వినాయక చవితి పండుగ వస్తుంది. మహా భారతాన్ని వ్యాసుని నోటిద్వారా విని సంస్కృతంలో లిఖించిన మహనీయుడుగా, పార్వతీదేవి ప్రియ పుత్రుడుగా, విఘ్నాలు జరుగకుండా కార్యక్రమాలను దిగ్విజయంగా నడిపించే విఘ్నేశ్వరుడుగా భావించి ఆయనను పూజిస్తారు. ముఖ్యంగా విద్యార్థులకు ఈ పండుగ ఎంతో ముఖ్యమైనది. ప్రతీ ఒక్క విద్యార్థి తమ పుస్తకాలను వినాయకుడి పాలవెల్లి మంటపంలో ఉంచి తమకు బాగా చదువు వచ్చేలా అనుగ్రహించమని ఆయనను ప్రార్థిస్తారు. వినాయకుడి విగ్రహం వ్రేలాడే పాలవెల్లి మామిడి ఆకులతోను, వివిధ రకాల ఫలాలతోను నిండి ఉండడమే కాకుండా అనేక రకాల ఔషధీయగుణాలు కలిగిన ఆకులను వినాయకుడి ప్రతిమపై ఉంచుతూ వాటి ద్వారా వెలువడే ఔషధ గాలిని పీలుస్తూ భక్తులు తమ శ్వాస కోశాలను శుభ్రం చేసుకుంటారు.

వినాయక చవితి జరిగిన అనతికాలంలోనే దసరా పండుగ వస్తుంది. ఈ పండుగ సందర్భంగా ప్రజలు ఎంతో సరదాగా ఆటలు ఆడడం, బంధువుల ఇళ్లకు వెళ్లడం, అధ్యాపకులను బహుమతులు ఇచ్చి గౌరవించడం చేస్తారు. మరికొన్ని రోజులకే దీపావళి పండుగ వస్తుంది. చెడుపై శ్రీకృష్ణ పరమాత్మ యుద్ధం చేసి దుష్టుడైన నరకాసురుడిని సంహరించి లోక కళ్యాణం కావించిన ఆనందం దీపావళి నాడు ప్రజలలో వెల్లివిరుస్తుంది. ఈ ఆనందాన్ని పంచుకుంటూ ప్రజలు మిఠాయిలు తింటూ బాణాసంచా కాలుస్తూ ఆ వెలుగులను చూసి ఆనందిస్తారు.

ఇలా గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగలు మనుష్యుల మధ్య స్నేహ బాంధవ్యాలను, సత్ సాంప్రదాయాలను పెంపొందిస్తాయి. పెద్దలంటే గౌరవం, వారి అనుభవాల ద్వారా జ్ఞాన సముపార్జన ఈ పండుగల సందర్భంగానే పిల్లలకు, యువతరానికి తెలిసి వస్తాయి.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. WAT/TRD/58/23-24, తేదీ. 08.09.2022

పని పేరు మరియు ప్రదేశం: వాల్తేరు డివిజన్‌లోని పద్దెనిమిది (18) ట్రాక్షన్ సబ్ స్టేషన్ కొరకు ట్రాక్షన్ సబ్ స్టేషన్ ఆపరేషన్స్ అవుట్ సోర్సింగ్ మూడు సంవత్సరాల కాలం.

టెండరు విలువ: ₹ 2,58,83,712/-, టెండరు ఫారం ఖరీదు: ₹ 5,900/-, బయాన: ₹ 2,79,400/-, పని పూర్తి చేయు కాలం: LOA 36 నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 03.10.2023న 1500 గంటలకు

పూర్తి వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD), వాల్తేరు

PR-582/0/23-24

విద్యార్థులు దంత సంరక్షణకై శ్రద్ధ చూపాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గల ప్రభుత్వ బిసి వసతి గృహాలలో విజ్ఞు దంత వైద్యశాల డాక్టర్ పెనగంటి సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో గురువారం నాడు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు దంత సంరక్షణ, దంత సంభందిత వ్యాధులు, వాటిపై తీసుకోవాల్సిన శ్రద్ధలపై అవగాహన కల్పించారు. బాలుర వసతి గృహంలో 62 మంది బాలురకు పరీక్ష చేయగా బాలికల వసతి గృహంలో 95 మంది బాలికలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన టూత్ బ్రష్ లు, పేస్ట్‌లు దంత సంరక్షణకు సంబంధించిన ఇతర వస్తువులను ఉచితంగా అందించినట్లు డాక్టర్ పి.సింహాద్రి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రేష్మా, సోనీ, గీతాంజలి, చంద్రిక, సునీత, పద్మ,హాస్టల్ వార్డెన్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కోటవురట్లలో జగనన్నకు చెబుదాం

స్పందన కార్యక్రమానికి 159 అర్జీలు

అనకాపల్లి(కోట ఉరట్ల), (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్నింటిని వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటి గూర్చి స్పష్టమైన వివరణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ ప్రజలందరూ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ అన్ని శాఖల జిల్లా అధికారులు మండలంలో సమస్యల పరిష్కారానికై వారానికి రెండు మండలాలు చొప్పున ఆ మండల కేంద్రానికి వెళ్లి పరిష్కరించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త ఆలోచనలతో మారుమూల ప్రజల సమస్యలు తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు.

ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి జిల్లాలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం శుక్రవారం కోటవురట్ల మండలంలో నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి వారి సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. స్పందన కార్యక్రమానికి 159 వినతులు వచ్చాయి. సమస్యలలో ఎక్కువగా భూతగాదాలు భూమి పట్టాలు ఇవ్వాలని ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, తాగునీరు, సాగునీరు, దగ్గరలో వైద్య, పశు వైద్య సదుపాయాలు కావాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి నర్సీపట్నం అడిషనల్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, డి ఆర్ డి ఎ పి డి లక్ష్మీపతి అర్జీలను స్వీకరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలో హెచ్టెక్ హానర్ 90 5జీ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలోనికి హెచ్టెక్ హానర్ 90 5జీని ఆవిష్కరించింది. ఏఐ (వ్లాగ్) మాస్టర్, 3840 హెచ్టెడ్ పిడబ్ల్యూఎం (పీడబ్ల్యుఎం) డిమ్మింగ్ టెక్నాలజీతో ఇండస్ట్రీ-లీడింగ్ క్వాడ్-కర్వ్ ఫ్లోటింగ్ డిస్‌ప్లే ఫీచర్‌తో కూడిన అద్భుతమైన 200ఎంపీ ప్రధాన కెమెరాతో, హానర్ 90 5జీ అద్భుతమైన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ను ఒకే పరికరంలో ప్యాక్ చేస్తుంది. ఈ సందర్భంగా హెచ్టెక్ సీఈవో మాధవ్ షేత్ మాట్లాడుతూ హెచ్టెక్ వద్ద భారతీయ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికత, స్వీయ-ఆధారిత పర్యావరణ వ్యవస్థను కలిగి ఉన్న బలమైన బ్రాండ్‌ను తిరిగి తీసుకురావడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించడం సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ సాంకేతికతతో వినియోగదారులకు సాధికారత కల్పించడంపై దృష్టి సారించామన్నారు. బలమైన ఆర్%డ%డీ సామర్థ్యాలతో కూడిన డిస్‌ప్లే టెక్నాలజీ, బ్యాటరీ టెక్ సాఫ్ట్‌వేర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆవిష్కరణలను తీసుకురావడానికి హానర్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. హానర్ బలమైన నెట్‌వర్క్ను ఉపయోగించుకుంటూ ఇండియాలో మొదటి స్మార్ట్‌ఫోన్‌ను పరిచయం చేస్తున్నామన్నారు.

అల్ట్రా క్లియర్ 200ఎంపీ కెమెరా, ఏఐ వ్లాగ్ విలాగ్ మాస్టర్, జీరో రిస్క్ ఐ-కంఫర్ట్ డిస్‌ప్లేతో సహా అత్యాధునిక ఏఐ సాంకేతికతలు అత్యుత్తమ-తరగతి ఆవిష్కరణలను కలిగి ఉన్న ఈ హ్యాండ్‌సెట్ స్మార్ట్‌ఫోన్ ఫోటోగ్రఫీ, డిస్‌ప్లే టెక్నాలజీలో విప్లవాన్ని తెలియజేస్తుందన్నారు. ఇది అందించే అధునాతన సాంకేతికత, డిజైన్ కలయిక అద్భుతమన్నారు.

అనకాపల్లిలో పలు సంస్థల ద్వారా 30 వేల వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మార్కెట్ యార్డులో లక్ష్మీ గణపతి దేవాలయంలో ఈరోజు జరిగిన వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ సమావేశంలో కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడారి కుమారస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు నిమజ్జనోత్సవం తదితర కార్యక్రమాలపై కమిటీ నేతలు సుదీర్ఘంగా చర్చించి అనకాపల్లిలో వివిధ సంస్థల ద్వారా తమ కమిటీ కలిపి సుమారు 30 వేల మట్టి ప్రతిమలను అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు, అదేవిధంగా గణపతి మాలధారణతో గణపతి నవరాత్రుల దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో దీక్షను పాటించాలని, ఇప్పటికే చోడవరం స్వయంభూ దేవాలయం ఈవో సత్యనారాయణను కూడా కలిసి గణపతి మాలధారణ వేసే భక్తులకు ఏ అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరామని చోడవరం స్వయంభు కార్యసిద్ధి వినాయక దేవాలయం ఈవో అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చిరాని తెలిపారు. ఇప్పటికే శారదా నది వద్ద గణపతి ఘాటు వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు అధికారులతో ప్రజాప్రతి నిధులతో మాట్లాడామని కుమారస్వామి తెలిపాటు. కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన వైసిపి అనకాపల్లి పట్టణశాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ భక్తులకు ప్రజలకు మెరుగైన సౌకర్యం కొరకు వినాయక ఘాట్ అభివృద్ధి కొరకు మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలు నిదులు ఇవ్వాలని కమిటీ కోరడంతో నిధులు మంజూరు చేశారని ప్రతిపాదనలు కూడా ఇప్పటికే పంపడం జరిగిందని తెలిపారు. మరొక వైస్ చైర్మన్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత బలమైన ఆధ్యాత్మిక సంస్థగా వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ బలోపేతం అయిందని. అన్ని ప్రాంతాలు అన్ని వర్గాల ప్రజలతో ఈ కమిటీ వేయడం అందరూ కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని ఉన్నారు. ఈ సందర్భంగా కమిటీ వ్యవస్థాపకుడు ఆడారి. కుమారస్వామిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కేఎం నాయుడు అర్రేపుకామేష్, పి సోమశేఖర్, బొడ్డేడ లక్ష్మీనరసింహరావు ఆళ్ల నాగేశ్వరరావు, కాండ్రేగుల శ్రీరామ్, కొడుకుల శ్రీకాంత్, రేబాక. మధు, పెంటకోట వరప్రసాద్, మల్ల సూరిబాబు, తాటికొండ శ్రీకాంత్, దాడి బుజ్జి, నీలగిరి శ్రీను, వేగి. కృష్ణ, ఎల్లపు శ్రీనివాసరావు, బొడ్డేడ బాస్కర్, దొర, రాజు, మరో కొంతమందిని కమిటీగా ప్రకటించారు.

మట్టి వినాయకులను పూజిద్దాం - పర్యావరణమును కాపాడుదాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మట్టి వినాయకుల విగ్రహాలు, వినాయక వ్రతకల్పము పుస్తకములు శనివారం కళాశాల దత్తత గ్రామాలైన మారేడు పూడి, అక్కిరెడ్డిపాలెం, గ్రామాలలో, పెదనాలుగురోడ్ల జంక్షన్, అగ్గిమర్రిచెట్టు, సంతబయల, కశింకోట తదితర ప్రాంతాలలో 6000 వేల మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం లేకుండా ఉండడానికి ఇటువంటి మట్టి వినాయకుల విగ్రహాలను వినియోగించడం మంచిదని తెలిపారు. విగ్రహాలను ఇంటిలోనే ఒక పూల కుండీలో నిమజ్జనం చేసి ఒక మొక్క నాటాలని, ప్రకృతి సంబంధ వస్తువులతోనే ఆ గణనాధుని పూజిద్దాం, అని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో కళాశాల యెన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రజలకు పర్యావరణ కాలుష్యం పై అవగాహన కల్పించడము జరుగుతుందని యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ సుధీర్ కుమార్ తెలియజేసారు.

అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు మోక్షగుండం విగ్రహాన్ని ఆవిష్కరించిన చైర్మన్

విజయనగరం: అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, దీనిలో ఇంజనీర్లు ముఖ్య భూమిక పోషిస్తున్నారని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల సేవలు శ్లాఘనీయమని పేర్కొన్నారు. స్థానిక జిల్లాపరిషత్ కార్యాలయంలో పంచాయితీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని, శుక్రవారం ఇంజనీర్స్‌డే సందర్భంగా జెడ్‌పి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం సమావేశ మందిరంలో జరిగిన ఇంజనీర్స్‌డే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన పుట్టిన రోజును ఇంజనీర్స్‌డేగా ప్రకటించడం, ఇంజనీర్లందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ, విశ్వేశ్వరయ్య గొప్పదనాన్ని వివరించారు. ఏ ప్రాంత అభివృద్ధి అయినా అక్కడి ఇంజనీర్ల మీదనే ఆధారపడి ఉందని అన్నారు. ఇంజనీర్స్‌డే సందర్భంగా సుమారు 75 మంది ఇంజనీర్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయితీరాజ్ ఎస్ఈ బిఎస్ఆర్ గుప్త, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, ఇఇ కెజిజె నాయుడు, పిఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రమణమూర్తి, వసంత అప్పారావు, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఇఇలు, డిఈలు, జెఇలు, ఎఈలు, ఇంజనీరింగ్ అసి స్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన 1990 సం., బ్యాచ్ మేట్స్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నాతవరం పిఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గాకే అప్పారావు పనిచేస్తూ, గత నెల 25న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఆయన ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లాలోని భీమిలి, పాయకరావుపేట, స్పెషల్ బ్రాంచ్, జి.ఆర్.పి, ప్రస్తుతం నాతవరం పనిచేస్తూ, అత్యుత్తమ పనితీరుతో అధికారుల మన్ననలు పొందేరు. 1990సం., బ్యాచ్ మేట్స్ అనిల్, సుబ్బరాజు, నాయుడు, రమేష్, సింహాచలం, బాబురావు, రఘు, బీశెట్టి వెంకటేశ్వరరావు, మిలిటరీ నాయుడుల ద్వారా సేకరించిన నగదును మధురవాడలోని అప్పారావు స్వగృహానికి హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రలు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపం తెలిపి, 60,000ల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా వారి జీవిత భాగస్వామికి అందజేశారు.

అల్లం , పసుపు బరువు తగ్గడానికి సహాయపడతాయి

అల్లం మరియు పసుపు రెండూ రూట్ ప్లాంట్ కుటుంబానికి చెందినవి. వీటిని ప్రపంచవ్యాప్తంగా వంటలలో విస్తృతంగా ఉపయోగిస్తారు. అద్భుతమైన ఔషధ గుణాలతో కూడా వీటిని ఉపయోగిస్తారు. ఆయుర్వేదం మాత్రమే కాదు, ఆధునిక శాస్త్రం కూడా ఈ రెండు అద్భుతమైన సుగంధ ద్రవ్యం ప్రయోజనాలకు మద్దతు ఇస్తుంది. దగ్గు మరియు జలుబు చికిత్స నుండి దీర్ఘకాలిక నొప్పి మరియు శరీరంలో మంటలు వరకు, ఈ రెండు మసాలా దినుసుల యొక్క ఆరోగ్య ప్రయోజనాలు అంతులేనివి.

అంతేకాకుండా, ఇవి కొవ్వును కరిగించే లక్షణాలు కలిగి ఉన్నాయి. బరువు తగ్గాలనే లక్ష్యంతో, చాలా మంది ప్రజలు తమ జీవక్రియను పెంచడానికి మరియు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేయడానికి అల్లం లేదా పసుపు టీ వైపు మొగ్గు చూపుతారు. అయితే ఇక్కడ ఒక చిక్కెంటంటే, మనం రెండింటిలో ఏది ఎంచుకోవాలి, ఏది ఎక్కువ ప్రయోజనాలను ఇస్తుంది?.

పోషక కంటెంట్: అల్లం మరియు పసుపు రెండూ ఒకే మూల కుటుంబం నుండి ఉద్భవించాయి. కానీ వాటి రుచి, రంగు, ఫ్లేవర్ భిన్నంగా ఉంటుంది మరియు వంటలో వివిధ మార్గాల్లో ఉపయోగిస్తారు.

పసుపులో పోషక కంటెంట్: పసుపు భారతీయ వంటకాలలో అంతర్భాగం. పసుపు మసాలా ఆహారానికి ఆహ్లాదకరమైన రంగును ఇస్తుంది. ఇది ఎక్కువగా పొడి రూపంలో ఉపయోగించబడుతుంది. రూట్ అరుదుగా వంటగదిలో చూటును కనుగొంటుంది. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది ఒక ముఖ్యమైన సమ్మేళనం మరియు పసుపు యొక్క అన్ని వైద్య లక్షణాలు కలిగి ఉంది. ఇది బలమైన యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఇది కాకుండా, పసుపులో పొటాషియం, ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, లినోలెనిక్ ఆమ్లాలు మరియు ప్రోటీన్లు వంటి ఇతర పోషకాలు కూడా ఉన్నాయి.

అల్లంలో పోషక కంటెంట్: అల్లం రెండు రూపాల్లో ఉపయోగించబడుతుంది. అవి పొడి మరియు పచ్చిగా ఉంటాయి. అల్లం తీపి మరియు రుచికరమైన వంటకాలకు రుచిని జోడించడానికి ఉపయోగిస్తారు. అల్లం రూట్‌లో పారిమిటిక్, ఒలీక్, క్యాప్రిక్ మరియు లినోలిక్ యాసిడ్స్ వంటి విభిన్న సమ్మేళనాలు ఉంటాయి. జింగిబెరిన్ మరియు ఫినాల్స్ మసాలా యొక్క చికిత్సా ప్రభావానికి ప్రధాన సమ్మేళనాలు.

పసుపు బరువు తగ్గడానికి: పసుపు టీ కడుపు సంబంధిత వ్యాధులకు చికిత్స చేస్తుంది. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఇది ఒక ముఖ్యమైన అంశం. వేడి టీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు దాని శోథ నిరోధక లక్షణాలు కొవ్వు కణాల విస్తరణను అణిచివేస్తాయి. పసుపులో కనిపించే అతి ముఖ్యమైన సమ్మేళనం కర్కుమిన్, దాని కొవ్వు కరిగించే లక్షణాలకు ఇది ప్రసిద్ధి. ఇది బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

అధ్యయనం: 1,600 కంటే ఎక్కువ మంది వ్యక్తులలో 21 అధ్యయనాల సమీక్షలో కర్కుమిన్ తీసుకోవడం బరువు, BMI మరియు నడుము చుట్టుకొలతను తగ్గించడంలో సహాయపడుతుందని కనుగొన్నారు. అలాగే, ఇది మీ జీవక్రియను నియంత్రించడంలో సహాయపడుతుంది.

అల్లం బరువు తగ్గడానికి: అల్లంలో జింజరోల్ మరియు షోగోల్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు మీ శరీరంలో అనేక జీవ విధులను ప్రేరేపిస్తాయి. ఇది బరువు తగ్గించే ప్రక్రియలో సహాయపడుతుంది. అల్లంలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరంలో మంటను కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. కొన్ని పంచర్సరాల క్రితం చేసిన ఒక చిన్న పరిశోధన అల్లం ఒక వ్యక్తికి ఎక్కువ కాలం నిండుగా ఉండేందుకు సహాయపడుతుందని సూచిస్తుంది. అలాగే, మీరు అల్లం మరియు నిమ్మకాయలను కలిపి తీసుకుంటే, అది మీ బరువు తగ్గించే కార్యక్రమానికి అదనపు ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

అల్లం మరియు పసుపు రెండూ కొన్ని ప్రత్యేక సమ్మేళనాలు కలిగి ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచే మరియు కొవ్వును కరిగించే లక్షణాలను కలిగి ఉంటాయి. అలాగే, వాటి ప్రభావాన్ని నిరూపించడానికి పరిశోధనలు ఉన్నాయి. కాబట్టి, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మీరు ఏదైనా ఇతర పానీయాన్ని ఎంచుకోవచ్చు. అదనపు బూస్ట్ కోసం, మీరు రెండింటితో టీ తయారు చేయవచ్చు. రుచిని అల్లం మరియు అర టీస్పూన్ పసుపును ఒక గ్లాసు నీటిలో వేసి మరిగించాలి. తర్వాత వడపోసి తాగాలి. ఇది ఆశించిన ఫలితాన్ని పొందడానికి మీకు సహాయం చేస్తుంది.

రోజుకి ఒక్క జామకాయ తింటే చాలు.!

జామకాయను పేదవారి ఆపిల్ అని పిలుస్తారు, జామ లేదా జామకాయ అనేది మానవ ఆరోగ్యానికి తగినట్టుగా తయారు చేయబడిన పండు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఈ పండు ఎంతో మేలు చేస్తుంది. అందుకే యాపిల్స్‌కు బదులు రోజుకో పండు తినండి, డాక్టర్‌కి దూరంగా ఉండండి అని చెప్పవచ్చు! ఎందుకంటే, మానవ ఆరోగ్యానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలను కలిగి ఉన్న పండ్లలో జామకాయ ఒకటి.

జామకాయలో పోషకాంశాలు: జామకాయ లో ఉండే విటమిన్లు, మినరల్స్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు. అభ్రిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా, ఈ పండులో కాల్షియం, ఫైబర్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం మరియు ఫాస్పరస్‌తో పాటు నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది.

జామకాయ యొక్క ఆరోగ్య ప్రయోజనాలు

బీపీ, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది: రోజుకు ఒక జామకాయను తీసుకోవడం ద్వారా అధిక రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలోకి వస్తాయని పరిశోధనలు కనుగొన్నాయి. దీనికి ప్రధాన కారణం ఈ పండులో ఉండే పొటాషియం, కరిగే ఫైబర్ మరియు విటమిన్ సి కంటెంట్. ప్రధానంగా పొటాషియం కంటెంట్ గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది మరియు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది మరియు ఈ పండులో ఉండే విటమిన్ సి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.

డయాబెటిస్ కంట్రోల్ కు జామపండు: జామపండు తినడానికి తియ్యగా ఉన్నప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఇది చాలా మేలు చేస్తుంది. జామ ఫైబర్ యొక్క మంచి మూలం మరియు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని కారణంగా, మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దీనిని తినవచ్చు. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ చక్కెర స్థాయిని ఆకస్మికంగా పెరగకుండా చేస్తుంది. జామలో ఉండే పీచు రక్తంలోని చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ ఆకుల సారం రక్తంలో చక్కర స్థాయిలను పెంచుతుందని అధ్యయనాలు వెల్లడించాయి.

ఈ పండులో ఉండే పొటాషియం గుండెను కాపాడుతుంది!

ఇప్పటికే చెప్పినట్లుగా, ఫైబర్ మరియు పొటాషియం కంటెంట్ సెబీ పండులో కనిపిస్తాయి, ఇది గుండె తన పనిని సరిగ్గా నిర్వహించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా పొటాషియం రక్తపోటును తగ్గిస్తుంది మరియు హృదయ సంబంధ వ్యాధుల సమస్యను నివారిస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది: జామకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి మరియు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. శరీరంలో మంటను కలిగించే ఫ్రీ రాడికల్ ఎలిమెంట్స్‌తో పోరాడడం ద్వారా ఆపి మన గుండె మరియు రక్త నాళాలను రక్షిస్తాయి.

గుండె ఆరోగ్యానికి: గుండె ఆరోగ్యంగా ఉండాలంటే పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. ఉదాహరణకు, గుమ్మడికాయ, అరటిపండు, నారింజ, దోసకాయ, నానబెట్టిన ఎండు ద్రాక్ష, ఎండు ఖర్జూరాలు ఆహారంలో ఉపయోగించాలి.

అలాగే కరిగే ఫైబర్ మరియు పొటాషియం అధికంగా ఉండే జామకాయను తినండి. అదనంగా, వారి ఆహారంలో విటమిన్ సి మరియు విటమిన్ బి6 వంటి విటమిన్లు అధికంగా ఉండే ఆహారాలను చేర్చండి. ఇవి రక్తపోటును నియంత్రిస్తాయి మరియు గుండె ఆరోగ్యాన్ని సక్రమంగా పనిచేసేలా చేస్తాయి.

జీవిత కాలాన్ని తగ్గించే ఆహార పదార్థాలు..!

మనం పాటించే ఆహార నియమాలే మన జీవిత కాలాన్ని నిర్దేశిస్తాయి. కొన్ని ఆహారాలను తినడం ద్వారా జీవిత కాలం తగ్గుతుంది. జీవిత కాలాన్ని పెంచుకోవాలి అనుకునే వారు వెంటనే కొన్ని ఆహారాలను తింటూ ఆపేయాలి. జీవిత కాలాన్ని తగ్గించే కొన్ని ఆహారాల గురించి ఇపుడు తెలుసుకుందాం.

ప్రతి ఒక్కరు సంతోషంతో కూడిన సుదీర్ఘమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటారు. కానీ, జీవిత కాలాన్ని పొడిగించుకోవడం మన చేతుల్లో ఉందా..? అంటే దీనికి అవును అనే చెప్పాలి. మన జీవన శైలి మరియు పాటించే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో మన జీవిత కాలాన్ని పెంచుకోవచ్చు.మంచి ఆహారాన్ని తింటే.. మన ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. కానీ కొన్ని ఆహారాలను తీసుకోవడం ద్వారా జీవిత కాలం తగ్గుతుందన్న విషయం మీకు తెలుసా..? జీవిత కాలాన్ని తగ్గించే కొన్ని ప్రమాదకరమైన ఆహార పదార్థాల గురించి ఇపుడు తెలుసుకుందాం.

దాదాపు 6 రకాల ఆహార పదార్థాలపై పరిశోధనలు చేశారు. ఈ అధ్యయనం 'నేచర్ ఫుడ్ జర్నల్'లో ప్రచురించబడింది. కొన్ని ఆహారపదార్థాలు తినడం వల్ల మన వయస్సు పెరుగుతుందని మరియు కొన్ని ఆహార పదార్థాలను ఒక్కసారి తిన్న కూడా వారి వయస్సు కూడా తగ్గుతుందనే విషయాన్ని ఈ అధ్యయనంలో తెలిపారు.బెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం.. ప్రాసెస్ చేసిన మాంసం జీవితాన్ని 26 నిమిషాలు తగ్గిస్తుందని ఈ అధ్యయనంలో తెలుపబడింది. మిచిగాన్ విశ్వవిద్యాలయానికి చెందిన నిపుణులు కూడా పిజ్జాపై పరిశోధనలు జరిపారు. ఈ పరిశోధనలో ఒక పిజ్జా తినడం వల్ల జీవితకాలం 7.8 నిమిషాలు తగ్గుతుందని.. శీతల పానీయాలు 12.4 నిమిషాలు.. హాట్ డాగ్‌లు 36 నిమిషాలు మరియు బీజ్ బర్గర్‌లు 8.8 నిమిషాలు తగ్గిస్తాయని కనుగొన్నారు.

ఈ ఆహారాలు తినడం ద్వారా జీవిత కాలం పెరుగుతుంది

మానవ ఆరోగ్యం మరియు పర్యావరణాన్ని మెరుగుపరచడానికి, ప్రజలు తమ ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాలి.ఈ అధ్యయనం లో కొన్ని పరిశోధనలు చేయగా,కొన్ని ఆహారాలను తీసుకోవడం ద్వారా జీవిత కాలం పెరుగుతుంది అని తెలిసింది.ఉదాహరణకు, పీనట్ బటర్ మరియు జామ్ శాండ్‌విచ్ తినడం వల్ల 33.1 నిమిషాల జీవితకాలం పెరుగుతుంది. కాల్చిన సాల్మన్ చేపలను తినడం వల్ల జీవితకాలం 13.5 నిమిషాలు పెరుగుతుంది.మరియు, టమాటలను తినడం వల్ల 3.8 నిమిషాల జీవితకాలం పెరుగుతుంది మరియు అవకాడో తినడం ద్వారా, 1.5 నిమిషాల జీవితకాలం పెరుగుతుంది.

వర్షాకాలంలో ప్రకృతి.. వర్షపు చినుకులు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. వర్షం కురిస్తే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ సీజన్‌లో బేస్టీ.. బేస్టీ.. ఫుడ్ తినాలనే కోరికలు ఎక్కువగా ఉంటాయి. అయితే, వర్షాలు ఆనందాన్నే కాదు.. రోగాలను వెంట తీసుకొస్తుంది. ఈ సీజన్‌లో అనారోగ్యాలు, అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలం తేమ ఎక్కువగా ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌లు పెరుగుదలకు అనువుగా ఉండే కాలం. ఇది మనం తీసుకునే ఆహార పదార్థాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. తేమ పెరగడం వల్ల. రోజు తినే పండ్లు, కూరగాయలపైనా.. బ్యాక్టీరియా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ పెంచుతుంది, జీర్ణ సమస్యలు ఎక్కువవుతాయి. వర్షాకాలం మీరు ఎలాంటి ఆహారాలకు దూరంగా ఉండాలో మనకు వివరించండి. ?

అరటిపండ్లు.. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండ్లను ఏ సీజన్‌లోనైనా తినవచ్చు, కానీ మీరు అరటిపండ్లను సాయంత్రం, రాత్రి పూట, ఖాళీ కడుపుతో తింటే మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వర్షాలలో అజీర్ణం, దగ్గు, ఆస్తమాతో బాధపడేవారు రాత్రిపూట అరటిపండ్లను తినకపోవడమే మంచిది. ఇది శరీరంలో కఫ దోషాని తీవ్రం చేస్తుంది. శ్లేష్మం పెంచుతుంది. దీని కారణంగా శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువ. వర్షాలలో అరటిపండు తినాలంటే.. ఉదయం పూట తినండి.

పంకాయ.. పంకాయలు బర్రింగ్ సెన్సేషన్, గ్యాస్ సమస్యను కూడా పెంచుతాయి, కాబట్టి వర్షాలలో దీనిని తక్కువగా తినండి. వర్షాలలో పంకాయల్లో కీటకాలు వేగంగా వృద్ధి చెందుతాయి. పొరపాటున మీరు పంకాయలతో పాటు ఈ కీటకాలను తింటే.. మీకు వాంతులు, దురద, అలెర్జీ, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్, ఫుడ్ పాయిజనింగ్ లాంటి ప్రమాదం ఉంది. పంకాయల్లో ఆల్కలాయిడ్ ఉంటుంది. వర్షాలలో దాని అమ్ల స్థాయి గణనీయంగా పెరుగుతుంది. ఇది శరీరానికి హాని కలిగిస్తుంది.

టమాటా, అల్లం.. వర్షాలలో టమాటా ఎక్కువగా తింటే.. అజీర్ణం, గ్యాస్ సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే, దీనిలో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, అల్లం కూడా తక్కువగా తీసుకోవాలి. ఇది కడుపులో గ్యాస్, చికాకును పెంచుతుంది.

ఆకు కూరలు.. వర్షాకాలం పాలకూర, బచ్చలికూర వంటి ఆకు కూరలు తినే ముందు జాగ్రత్త వహించాలి. అధిక తేమ కారణంగా.. ఈ ఆకులపై బ్యాక్టీరియా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. వీటిని సరిగ్గా శుభ్రం చేయకుండా తీసుకుంటే.. జీర్ణకోశ ఇన్ఫెక్షన్లు, జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. ఇవి వండే ముందు నీటితో బాగా శుభ్రం చేయండి.

క్రూసిఫెరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కుటుంబానికి చెందిన కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. అయితే, వర్షాలలలో తక్కువగా తీసుకుంటేనే మంచిది. ఈ కూరగాయలలో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుంటుంది. ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది.

బెర్రీలు.. వర్షాకాలం స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్‌బెర్రీస్ వంటి బెర్రీలలో ఫంగస్ గ్రోత్ ఎక్కువగా ఉంటుంది. కలుషితమైన బెర్రీలు తింటే జీర్ణ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

ఓట్స్‌లో ఇది కలిపి మాస్క్ వేస్తే.. !

చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అయితే, చాలామంది అమ్మాయిలు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బందిపడుతూ ఉంటారు. సెబమ్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, జన్యుపరమైన కారణాలు, వృద్ధాప్యం వంటి కారణాల వల్ల చర్మం ఉపరితలంపై ఓపెనింగ్స్ పెద్దవి కావచ్చు. ఓపెన్ పోర్స్ కారణంగా మొటిమలు, వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్, బ్రేక్‌అవుట్స్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఓపెన్ పోర్స్‌ను పూర్తిగా తగ్గించలేనప్పటికీ.. వీటిని కవర్ చేయడానికి కొన్ని ఎఫెక్టివ్ హోంరెమెడీస్ సహాయపడతాయి.?

ముల్తానీ మట్టి.. ముల్తానీ మట్టి ఓపెన్ పోర్స్‌ను కవర్ చేయడానికి ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది చికాకు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. ఇందులోని సహజ శీతలీకరణ గుణాలు చర్మాన్ని శాంత పరుస్తాయి, చర్మంలోని అధిక సెబమ్‌ను గ్రహిస్తుంది, పేరుకున్న మలినాలను తొలగిస్తుంది. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ముల్తానీ పట్టిలో రోజ్ వాటర్ కలిపి మృదువైన పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోండి. రోజ్ వాటర్ అందుబాటులో లేకుంటే, పెరుగు, టమాటా రసం కూడా ఉపయోగించవచ్చు. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయి.?

శనగపిండి.. శెనగ పిండి దశాబ్దాలుగా దాని సౌందర్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది అద్భుతమైన ఎక్స్‌ఫోలియంట్, క్లెన్సర్‌గా పని చేస్తుంది. చర్మం నుంచి అదనపు మూనెను సమర్థవంతంగా తొలగిస్తుంది. శనగపిండిలో పెరుగు, ఆలివ్ నూనెతో మిక్స్ చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి, వృత్తాకారంలో సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. ఫేస్ ప్యాక్‌ని తీసివేసిన తర్వాత మీ ముఖంపై కొన్ని ఐస్ క్యూబ్‌లను సున్నితంగా రుద్దండి.

ఐస్ క్యూబ్స్.. ఓపెన్ పోర్స్ తగ్గించడానికి ఐస్ క్యూబ్స్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. శుభ్రమైన క్లాత్ తీసుకుని దానిలో ఐస్ క్యూబ్ వేసి చుట్టండి. వీటితో 15-30 సెకన్ల పాటు సున్నితంగా రుద్దండి. చల్లని ఉష్ణోగ్రత రక్త నాళాలను సంకోచించడానికి హాయపడతాయి, చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. తద్వారా మీ రంధ్రాలు చిన్నవిగా కనిపిస్తాయి. ఇది చర్మానికి రిఫ్రెష్, టోనింగ్ ప్రభావాన్ని అందిస్తుంది.

ఓట్స్.. ఓట్స్ చర్మపు చికాకు, దురదను తగ్గిస్తుంది. ఇవి ఓపెన్ పోర్స్‌ను తగ్గించడానికి సహాయపడతాయి. ఓట్స్‌ను మెత్తగా పొడి చేసి, దానిలో నీళ్లు, తేనె వేసి పేస్ట్‌లా కలపండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. అరగంట తర్వాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఆ తర్వత మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

డయాబెటిస్ వ్యాధికి దగ్గర చేసే 10 అలవాట్లు



డయాబెటిస్. ఈ వ్యాధితో సతమతమయ్యేవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. దీనికి కారణం జీవనశైలిలో వచ్చిన మార్పులే. అవేమిటో తెలుసుకుందాము. చక్కెర శాతం అధికంగా పున్న శీతల పానీయాలను తరచూ తాగటం. ఉదయం వేళ అల్పాహారాన్ని తినకుండా దాటవేస్తుండటం. భోజనంలో కూరగాయలు, పండ్లు వాటా పూర్తిగా తీసుకోకపోవడం.

చేపలు వంటి మాంసాహారానికి బదులు జంక్ ఫుడ్ తింటుండటం. పాస్తా, బంగాళదుంపలు, వైట్ బ్రెడ్ తినడం ఎక్కువ చేయడం. రాత్రి 9 గంటల లోపు చేయాల్సిన భోజనాన్ని అర్ధరాత్రి 11 తర్వాత తింటూ పుండటం. బటర్ నాన్, బటర్ కేక్, ఇలా వెన్నతో చేసినవి విపరీతంగా తినడం.

పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి రుగ్మతలలో పుండటం. ఉదయం నుంచి అర్ధరాత్రి దాటినా కంప్యూటర్ ముందు కూర్చుని పని చేస్తుండటం. కనీసం 30 నిమిషాల పాటు కూడా వ్యాయామం చేయకుండా పుండటం.

హిమోగ్లోబిన్ శాతం తగ్గినవారు ఇవి తాగాలి



రక్తహీనత వంటి వ్యాధిని ఎదుర్కొంటున్నట్లయితే, వెంటనే ఆ సమస్యను అధిగమించేందుకు ప్రయత్నం చేయాలి. ఇక్కడ తెలిపిన జ్యూస్‌లలో దేనినైనా క్రమం తప్పకుండా తీసుకుంటుంటే రక్తహీనత సమస్యను అధిగమించవచ్చు. అవేమిటో తెలుసుకుందాము. బీట్‌రూట్ రసం శరీరంలో రక్త స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది.

బచ్చలికూర, పుదీనా రసం శరీరంలో రక్త కొరతను తీర్చడానికి మంచి ఎంపిక. దానిమ్మ రసం కూడా శరీరంలో రక్తాన్ని పెంచుతుంది. ఇందులో తగినంత విటమిన్ సి ఉంటుంది. నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. దీంతో శరీరంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. నేరేడు కాయ, ఉసిరి రసాలను తాగడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది.క్యారెట్, పాలకూర రసం తాగడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం పెరుగుతుంది. పుచ్చకాయ రసం త్రాగండి, ఇది శరీరంలో రక్త కొరతను తీరుస్తుంది.

విష రసాయనాలను విడిచిపెట్టిన ఫార్మా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం గ్రామంలోకి కొండ గేడ్డ ద్వారా విష రసాయనాలు విడిచిపెట్టిన ఫార్మా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, డెవలపర్ బాధ్యతలను సక్రమంగా నిర్వహించని రాంకీ యాజమాన్యంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, తానం గ్రామ ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, కాలుష్యం అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిటియం జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ శుక్రవారం పరవాడ డిప్యూటీ తహసిల్దార్ శాంతి భూషణ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని డిటి హామీ ఇచ్చారు. ఇప్పటికే వ్యర్థ జలాలను ట్యాంకర్ల ద్వారా రాంకీ యాజమాన్యం కొంత తరలించిందని మిగిలింది కూడా తరలించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాలకి రసానికి వ్యర్థ జలాలు రాకుండా భూగర్భ జలాలు నాశనం కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని గని శెట్టి కోరారు.

ఏటికొప్పాకలో నూతన పెన్షన్లు పంపిణీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ ఒక్కరికి మాత్రమే దక్కుతుందని జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి అన్నారు. మండలంలోని మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో మంజూరైన నూతన పెన్షన్ లను గురువారం నాడు అమె లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వృద్ధాప్య, వితంతువు పెన్షన్లు రావాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే వారని,ప్రస్తుతం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా వారి ఇళ్ల దగ్గరే పెన్షన్లు తీసుకుంటున్నారన్నారు. పెన్షన్లతోపాటు అన్ని రకాల పథకాలను పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందజేసే విధంగా ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు చక్కని పరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, వైసిపి నాయకులు సేనాపతి రాము పార్టీ అధ్యక్షులు కర్రు రవి, వైస్ సర్పంచ్ కర్రి సింహాచలం, సెక్రెటరీ సత్యనారాయణ, ఎంపీపీ స్కూల్ చైర్మన్ మొల్లెటి ప్రసాద్, సైనిక్ మాజీ చైర్మన్ నగరెడ్డి సత్యనారాయణ, బండ సతీష్, కాపారపు నాగేంద్ర, కుందూరు సత్తిబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో పరిశ్రమల లో అవసరమైన భద్రత ప్రమాణాలు పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన భద్రతా ప్రమాణాల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో పూర్తి భద్రత ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ జరుపుతూ ఉండాలన్నారు ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించవలసిన ముందస్తు జాగ్రత్తలు గురించి వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన ఫస్ట్ ఎయిడ్ చికిత్స పై కార్మికులకు శిక్షణ ఇవ్వాలన్నారు. అంతకుముందు గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలు గూర్చి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీధర్ వివరించారు. రైస్ మిల్లులతో సహా అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు చెక్ లిస్టు ప్రకారం తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ జెడ్. ఎం. త్రినాథ్, డి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు, ఈసీటీ ఈ నాగిరెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణ, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఇ, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గములో గల రాంబిల్లి మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీల్లో గురువారం నాడు మండల కేంద్రమైన రాంబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దిమిలి పంచదార్ల,మూలజంప,హరిపురం లాంటికోడూరు, కొత్తపట్నం,లోటస్ పాఠశాల,రాంబిల్లి పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు సుమారు 120 మంది పాల్గొన్నారు.ముందుగా జెడ్పిటిసి దూళి నాగరాజు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శిరీష శ్రీనుబాబు, పాఠశాల హేడ్మాస్టర్ కమిటీ చైర్మన్ వర్మ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, పాల్గొన్న పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు రీ సర్వే పత్రాలను అందజేసిన పైలా

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామ సచివాలయంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం సమగ్ర రీ సర్వే యొక్క పత్రాలను రైతులకు శుక్రవారం రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు అందజేశారు. ఈ పత్రాల్లో ఎవరికైనా తప్పులు ఉంటే 15 రోజుల్లో సంబంధిత అధికారులకు తెలియచేస్తే వారు మరలా సర్వే చేసి పాస్ బుక్ లు జారీ చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో వందేళ్ల తరువాత రాష్ట్రంలో తొలి సారిగా ఈ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , ఉప సర్పంచ్ బండారు రామారావు, వి.ఆర్.ఓ వెంకటేశ్వరరావు, సర్వేయర్ మణికంఠ, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటా ధర్మ ప్రచారం

పరవాడ, (విశాఖ సమాచారమ్): సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం రావాడ పంచాయతీ గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయం కేంద్రంగా ఇంటింటా ధర్మ ప్రచారం కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండలం సహకన్వీనర్ పైల శ్రీను మాట్లాడుతూ ఇంటింటా ధర్మ ప్రచారం కార్యక్రమం ప్రతి ఇంటికి కరపత్రం, స్టిక్కర్ ఇవ్వడం, కుటుంబాలు పరిస్థితులు అడిగి తెలుసుకోవడం, మన సనాతన ధర్మం గురించి పనిచేయాలని చెప్పడం, అనారోగ్యంగా ఉండే వాళ్ళని గుర్తించడం వాళ్లకు ప్రత్యేకంగా దేవాలయాలు హెూమం చేసి సమస్త పని చేయడం జరుగుతుందని అన్నారు. పరవాడ సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ వెన్నల అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి నెలలో ఏకాదశి రోజు నగర సంకీర్తన హనుమాన్ చాలీసా, పౌర్ణమి రోజు గ్రామం అంతా కలిసి సామూహిక హారతి కార్యక్రమం, వారం వారం భజన చేయాలని తెలిపారు. మండలం లో అన్ని దేవాలయం కేంద్రంగా కార్యక్రమం చేయాలని చెప్పడం జరిగింది. అలాగే ఈనెల 17వ తేదీన విశ్వకర్మ జయంతి ప్రతి గ్రామంలో పంచాయతీ కేంద్రంగా చేది వృత్తులు, భవన నిర్మాణ కార్మికులు కలిసి ప్రతి పంచాయతీ కేంద్రంగా చేయాలని పిలుపు నివ్వడం దేవాలయం లో ప్రతి నెల లో ఏకాదశి, పౌర్ణమి కీ దైవ శక్తి బయటకు వస్తుంది ఈ శక్తి గ్రామంలో నిలబడాలంటే ఆరాధన నగర సంకీర్తన హనుమాన్ చాలీసా, భజన చేయడం మంచిది. అందువలన ప్రతి దేవాలయాలు ఈ కార్యక్రమం. చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం కమిటీ సభ్యులు మళ్ళమూర్తులు తోట రవణమ్మ, డి లక్ష్మి, టి కళావతి, యమ్ పుష్ప, సత్య వతి, తోట రాము, చెవాకుల అచ్చిబాబు, డి గణేష్, జి సోమునాయుడు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ గౌరీ పరమేశ్వరి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారిని శ్రావణమాసం ఐదవ శుక్రవారం సందర్భంగా పూల మాలలు, తులసి మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి పూలతో కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి గౌరీ పరమేశ్వరి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని హైస్కూల ల విద్యార్థిని విద్యార్థులు మండల స్థాయి ఆటలు పోటీలు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ గొల్ల బాబూరావు చేతుల మీదుగా ప్రారంభించారు మండలంలోని 12 హైస్కూల్లో విద్యార్థులు వివిధ ఆటలు పోటీలలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా భౌతికంగాను దృఢంగా ఉండాలంటే ఆటల పోటీలు అరోగ్యానికి మరియు వారిలో ఉన్న కళాతృకతను ఎంతో ప్రోత్సహించు ఇస్తాయని అయన అన్నారు వారితో పాటుగా మండల పరిషత్ అధ్యక్షులు రత్నం గ్రామ సర్పంచ్ రత్న కుమారి జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ స్కూల్ కమిటీ చైర్మన్ పద్మ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు నరసింహమూర్తి మండల వైస్ ఎంపీపీలు నానాజి ఈశ్వరరావు పిఏసిఎస్ వేంపాడు అధ్యక్షులు ఎస్ గోవింద గొల్ల బాబురావు తాతబాబు శేషారత్నం మండల స్థాయి ఆటలు కోఆర్డినేటర్ గా ఫిజికల్ డైరెక్టర్ షేక్ బేబీ స్కూల్ హెడ్మిస్ట్రెస్ లలితారాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వేంపాడు పీడీ రామ్ కుమార్ చిరంజివి నాగరాజు తదితర పీఈటీలు పీడీలుతెలుగు ఉపధ్యాయులు టీ వి రమణ క్రీడాకారులు పాల్గొన్నారు. అలానే సెప్టెంబర్ 19న నియోజవర్గ స్థాయి పాటల పోటీలు కోటవురట్లలో జరుగుతాయని పీడీ రామ్ కుమారు తెలియజేశారు.

చదువుకునే విద్యార్థులకు రోటరీ క్లబ్ తమ వంతు సేవలను అందిస్తుంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రోటరీ క్లబ్ చదువుకునే విద్యార్థులకు ఎటువంటి నదుపాయాలు కల్పించగలదు అనే అంశంపై స్థానిక న్యూ కాలనీలో గల రోటరీ హాల్ లో గురువారం రాత్రి రోటరీ సమావేశంలో విశాఖ జిల్లా ప్రాథమిక విద్య , అక్షరాస్యత జిల్లా కన్వీనర్ బుద్ధ రమణాజీ రోటరీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు .రోటరీ ఆధ్వర్యంలో పై అంశంపై ప్రతి స్కూల్లో చదువుతున్న పిల్లలతో వారి యొక్క సమస్యలు వారి నదుపాయాలు ,చదువుకోటానికి కావలసిన ఏర్పాట్లు అదే విధంగా రోటరీ వారికి ఏ చెయగలదు అనే విషయాన్ని సభ్యులకు వివరించడం జరిగింది. రోటరీ పోలియో నిర్మూలనతో పాటు మరికొన్ని విషయాలపై కేంద్రీకరించి ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ముందుకు వస్తుందని అదే ఉద్దేశంతో రోటరీ సభ్యులందరూ తమ వంతు సాయంగా రోటరీ తాలూకా పేరుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టడం వలన ప్రజలకు మంచి జరుగుతుందనే ముఖ్య ఉద్దేశంతో ప్రపంచవ్యాప్తంగా రోటరీ సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు పీ.జి .నాయుడు కార్యదర్శి ఆడారి రామకృష్ణ పక్షలు జి .రమణ, జి గౌరీపతి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి రోటరీ సభ్యులు బి.ఎస్ .గుప్తా కే.ఎల్.ఆర్ .కుమార్,సా నా శ్రీనాథ్,రవి రామ్ జోహార్, ఉపపల జమిందార్ నరసింహం, ఆరెపు కామేష్ , రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి పూజిద్దాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి పూజిద్దాం అని విశాఖపట్నం ఎం పి, తూర్పు నియోజవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు లాసన్స్ బేకాలని వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వినాయక చవితి సందర్భంగా విశాఖ తూర్పు నియోజకవర్గంలో 92000 వేల వరకు వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నామని, వినాయకుని ప్రతిమతో పాటుగా ఒక వినాయక పూజ ప్రతకల్పము పుస్తకం కూడా ఇవ్వనున్నామని వెల్లడించారు. గణపతి పూజకు వినియోగించే 21 రకాల పత్రులు ఔషధ గుణాలు కలిగి ఉంటాయన్నారు. వాటన్నింటినీ కాపాడుకోవలసిన అవసరం మనకు ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా తూర్పు నియోజకవర్గం లో ఉన్న 92 సచివాలయంలో గాను 15 వార్డులలో 1812 క్లస్టర్లకు గాను విగ్రహాల పంపిణీకి మూడు టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు.అదేవిధంగా అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించి ప్రతి వినాయక పందిరి మండపాలలో అన్నదాన సమారాధన కార్యక్రమాలలో భాగంగా ఉచితముగా బియ్యము పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రసాయనాలతో కూడిన విగ్రహాలను వాడకూడదని అదే విధంగా తద్వారా మళ్ళ సంపదకు ఎంతో నష్టం వాటిల్లుతుందని సూచించారు. భూమి, గాలి, నీరు రసాయన కాలుష్యాలతో, భార లోహాలతో నాశనం కాకుండా కాపాడాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా వినాయక నిమజ్జన సమయాల్లో కూడా ప్రతి ఒక్కరు తూడా తప్పకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు నియోజవర్గ కార్పొరేటర్లు, వార్డు వైసిపిఇన్చార్జిలు వార్డు అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించండి మహాప్రభు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్లో గుంతల పడ్డ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించండి మహాప్రభు అంటూ ప్రజలు వేడుకుంటున్నారు.గాజువాక ఎలమంచిలి రోడ్డులో ప్రతిరోజు వందల కొలది అమ్యతావురం పరిశ్రమలకు బస్సులు, ద్విచక్ర వాహనాలు , ఎన్ టి పి సి కార్మికులు, ఇతరత్రా గ్రామాల ప్రయాణికులు తిరుగుతూ ఉండే ఈ రహదారి గుంతల మయం కావడంతో వర్షాకాలంలో చెరువులను తలపించే విధంగా ఉండటంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి మరమ్మలు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ నూకంబిక అమ్మవారికి అమావాస్య పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీనూకాంబిక ఆలయం లో అదిబాబు అమావాస్య యాత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అమ్మవారికి అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఉపహారం పెట్టి అనంతరం అడిగర్ల శ్రీనివాసరావు, కనకమహాలక్ష్మి దంపతులు , మరికొంతమంది విరాళాలతో సుమారు ఆరువందల మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు. గురువారం రాత్రి జరిగిన అమావాస్య పూజ సందర్భముగా షణ్ముఖ స్వీట్స్ అధినేత కంభంపాటి భాను దంపతులు బూరెలు, వడలు , పులిహోర, పరమాన్నం, పెరుగు గారెలు,అరిసెలు వంటి పిండివంటలను మహా నైవేద్యంగా అమ్మవారికి సమర్పించారు.

అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి కొల్లూరు సూర్యకిరణ్, శివాని దంపతులు 13,800 రూపాయిలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా దాతలందరిని దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, వైసిపి నేత, దాడి జయపీర్, ఈ ఓ బండారు ప్రసాద్ లు సత్కరించారు.ఈ కార్యక్రమాలలో అదిబాబు అమావాస్య యాత్ సభ్యులు, ధర్మకర్తలు ఆడారి ఉమా శ్రీనివాసరావు,పీలా లక్ష్మి శ్రీనివాసరావు,కొండారి రవీంద్రనాథ్,గొల్లవిల్లి నర్సింగరావు,పాము అనురాధ నన్నిబాబు, మల్లవరపు ఈశ్వరరావు, యనమండ్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలోని కళాశాలల్లో పోలీసుల జులుం

విజయవాడ: విజయవాడలోని వివిధ కళాశాలల్లో పోలీసులు జులుం ప్రదర్శించారు. తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ విద్యార్థులు నిరసన చేస్తారేమోనన్న ఉద్దేశంతో పోలీసులు కళాశాలలను బలవంతంగా ఖాళీ చేయించారు. నగరంలోని సిద్దార్థ, పీవీపీ ఇంజినీరింగ్ కళాశాలల్లోకి పెద్ద ఎత్తున పోలీసులు వెళ్లారు. తరగతులు సస్పెండ్ చేయించి కళాశాలలకు సెలవు ఇప్పించారు. కళాశాలలో ఎవరూ ఉండకూడదంటూ విద్యార్థులను బయటకి పంపించారు.

చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని విద్యార్థులు వాట్సాప్‌ల్లో మెసేజ్‌లు పెట్టుకున్నారు. మద్దతిచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు ఆందోళన చేస్తున్న విధంగానే తమ కార్యక్రమాలు ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో విద్యార్థులు ఆందోళనలకు దిగకుండా ముందస్తు కట్టడి చర్యలు తీసుకున్నారు. కళాశాలల్లో భారీగా మోహరించి, బలవంతంగా తరగతులను రద్దు చేయించారు.అంతేకాకుండా కళాశాలలకు సెలవు ఇప్పించాలని యాజమాన్యంపై ఒత్తిడి చేశారు. దీనిపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను చదువుకోనీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు.

టెట్ పరీక్షకు వెళ్లి.. గర్భిణి మృతి

పటాన్‌చెరు : టెట్ పరీక్ష రాసేందుకు వెళ్లిన ఎనిమిది నెలల గర్భిణి పరీక్ష కేంద్రంలోనే మృతి చెందింది. ఈ ఘటన పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగింది.

గచ్చిబౌలి ఇంద్రానగర్‌కు చెందిన రాధిక.. భర్త, తన ఇద్దరు పిల్లలు అమృత వర్షిణి, కాత్యాయనితో కలిసి పరీక్ష కేంద్రానికి వెళ్లారు. పరీక్ష ప్రారంభ సమయం దగ్గర పడటంతో.. వేగంగా పరీక్ష కేంద్రంలోని గదికి వెళ్లేందుకు రాధిక ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆమె వేగంగా వెళ్లడంతో బీపీ ఎక్కువై చెమటలు బాగా పట్టి పరీక్ష నిర్వహించే గదిలోనే పడిపోయింది. హుటాహుటిన రాధికను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి ఆమె భర్త అరుణ్ తీసుకెళ్లారు. అయితే అప్పటికే రాధిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గుండెపోటు వచ్చి ఆమె చనిపోయి ఉండవచ్చని వైద్యులు భావిస్తున్నారు.

మెక్సికో పార్లమెంటులో గ్రహాంతరవాసులు!

మెక్సికో పార్లమెంట్ సమావేశాల్లో.. అరుదైన, విచిత్రమైన పరిణామం సంభవించింది. గ్రహాంతరవాసుల భౌతిక కాయాలుగా భావిస్తున్న రెండు వింత ఆకారాలను కొందరు పరిశోధకులు ఏకంగా చట్టసభల్లో ప్రదర్శించారు. ఏలియన్స్‌పై తాము జరిపిన పరిశోధనల్లో వెలుగుచూసిన అంశాలను చట్ట సభ్యులకు వివరించారు. ఈ ప్రదర్శన గ్రహాంతర జీవుల ఉనికి గురించి మరోసారి చర్చకు దారితీసింది.

చెట్టుపల్లిలో నూతన పింఛన్లు పంపిణీ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను వైస్ ఎంపిపి ఇన్నం రత్నం రమణ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ జివి.రామచంద్రరావు ఆధ్వర్యంలో ఇంజనీర్ల దినోత్సవంను పురస్కరించుకొని ఇన్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) స్టూడెంట్ చాప్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భీమునిపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్స్, అండ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జి.పద్మావతి, ¬టర్ రిసోర్స్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రయాన్ -3 పై పోస్టర్ ప్రదర్శన, సాంకేతిక ప్రాజెక్టు ప్రదర్శనలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూపీలో 1.3 లక్షల స్కూళ్లలో తనిఖీలు

ఉత్తర్ ప్రదేశ్ లో వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పాలనలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని 1.3 లక్షల ప్రభుత్వ స్కూళ్లలో సేఫ్టీ ఆడిట్ కు యోగీ ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. స్కూళ్లలో భద్రత, భవనాల నాణ్యతను పరిశీలించేందుకు వీలుగా ఈ ఆడిట్ కొనసాగనుంది. తద్వారా విద్యార్థులు చదువుకునే చోట భద్రంగా ఉండాలనేది సర్కార్ ఉద్దేశం.

ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం భవనాల భద్రత, వినియోగాన్ని నిర్ధారించడానికి 1.3 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలలపై ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించింది. పాఠశాల భవనాల పరిశీలన, క్యాంపస్ బయటి ప్రాంతాలతో పాటు గదుల్లో పరిశీలనల కోసం విద్యా శాఖ ఆడిట్ చెక్‌లిస్ట్ ఇచ్చింది. పాఠశాల భవనాలను చాలా మంచివి, మంచివి, చెడ్డవి, చాలా చెడ్డవిగా వర్గీకరించాలని ప్రాథమిక విద్యాశాఖాధికారులందరినీ డైరెక్టర్ జనరల్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయ్ కిరణ్ ఆనంద్ కోరారు.

రాష్ట్రంలోని స్కూళ్లలో సరిహద్దు గోడ, నేల, గోడలలో ఇటుక పనితనం, మెట్లు, ర్యాంప్‌లు, మరుగుదొడ్లు, అగ్ని, విద్యుత్, వరద భద్రత వంటి అంశాలపై ఆధారపడి వీటికి రేటింగ్ ఇస్తారు. శిథిలమైన భవనాల పునర్నిర్మాణంతో పాటు, విస్తృతమైన పాఠశాల భద్రతా ఆడిట్ నిర్వహించడం ద్వారా నిర్మాణాల స్థిరత్వం కోసం ఇప్పటికే ఉన్న భవనాలను తనిఖీ చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 13,698 పాఠశాల భవనాలు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్నట్లు విద్యాశాఖ గుర్తించింది. వీటిలో 7,100 పాఠశాలల్లో కూల్చివేత పనులు కొనసాగుతున్నాయి.

రాష్ట్రంలోని స్కూళ్లలో నిలువు గోడలు, స్లాబ్‌ల పరిశీలన కోసం పగుళ్లు, సీపేజ్, తేమ వంటి లోపాలను గుర్తించాలని అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. ఇందుకోసం నాలుగు అంశాలతో కూడిన మార్గదర్శకాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.త్వరలో ఈ తనిఖీలు పూర్తి చేసి అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నారు.

జగన్ కే ఓటు... సైకిల్ తో షాక్...!

ఏపీ సీఎం ఎవరో తెలుసు. ఆయన ఇస్తున్న పథకాలు కూడా బాగా తెలుసు. వాటిని అందుకుంటున్న వారు మీ ఓటు ఎవరికి అంటే జగన్ బాబుకే అని చెబుతున్నారు. అయితే మన గుర్తు ఏమిటి అంటే మాత్రం ఏ మాత్రం తడుముకోకుండా సైకిల్ అని చెప్పేసి షాక్ ఇస్తున్నారు. ఈ ముచ్చట శ్రీకాకుళం జిల్లాలో జరుగుతోంది.

అది కూడా సీనియర్ మంత్రివర్యులు అయిన ధర్మాన ప్రసాదరావు సమక్షంలో జరుగుతోంది. మంత్రి గడప గడపకు మన ప్రభుత్వం అంటూ శ్రీకాకుళంలోని జ్యోతీబా పూలే కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏమమ్మా పథకాలు అందుతున్నాయా అని అందరికీ అడిగారు. మీ ఓటు ఎవరికి అంటే జగన్ బాబుకే అన్నారు.

దాంతో మంత్రి ముఖం వెలిగి పోయింది. ఇంతకీ మన గుర్తు ఏమిటి అని అడగ్గానే అదే జనం నుంచి సైకిల్ అంటూ ఠక్కున జవాబు రావడం మాత్రం మంత్రి గారు జీర్ణించుకోలేనిది అయింది. అంతా బాగా చెప్పి గుర్తు వద్దకు వచ్చేసరికి సైకిలెక్కేసిన కాలనీవాసుల తీరు చూసి మంత్రి అవాక్కయ్యారుట.

అంతే కాదు ఏమీ మాట్లాడలేకపోయారుట. ఆ వెంటనే పార్టీ క్యాడర్ ని పిలిచి గుర్తు గురించి బాగా అవగాహన కల్పించాల్సి ఉందని అంటున్నారు. అర్జంటుగా వైసీపీ గుర్తు మీద ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరడం విశేషం. లేకపోతే లేని పోని ఇబ్బందులు వస్తాయని పార్టీ నాయకులను హెచ్చరించారుట.

అసలు ఇలాంటి ముచ్చట్లు మంత్రిగారి ముందే తరచూ జరుగుతూండడం విశేషం. గతంలో కూడా ఇలాగే ఏవో పథకాలు ఇస్తూ వేదిక మీదకు వచ్చిన ఒక మహిళతో మంత్రి వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటేస్తావు అని అడిగితే ఆమె తడుముకోకుండా టీడీపీ అని జవాబు ఇచ్చి ధర్మానను డిఫెన్స్ లో పడేసింది అంటున్నారు.

శ్రీకాకుళం అయితే టీడీపీకి ఒకపుడు కంచుకోట. వైఎస్సార్ ప్రభంజనంలో సైతం మెజారిటీ సీట్లను ఈ జిల్లాలో టీడీపీ గెలుచుకుంది. అయితే ఆ వైభవానికి జగన్ 2019 ఎన్నికల్లో గండి కొట్టారు. మొత్తం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది సీట్లు ఉంటే ఎనిమిది సీట్లను గెలుకుని టీడీపీని ఏమీ కాకుండా చేసింది. ఆనాడు వైసీపీ గుర్తు జనాలకు తెలియకపోతే ఇన్ని సీట్లు వచ్చేవి కావు కదా అని కూడా అంటున్నారు.

ఇపుడు మంత్రి గారు స్వయంగా ఎవరికి ఓటేస్తావు అంటూ జనంలోకి వస్తూంటే సైకిల్ టీడీపీ అని జనాలు అంటున్నారు అంటే గుర్తు పార్టీ తెలియకా లేక వారి మనసులో అదే ఉందా అన్నది కూడా వైసీపీలో చర్చకు వస్తోంది. వైసీపీ పెట్టి 12 ఏళ్ళు పై దాటింది. ఎన్నో ఎన్నికలను చూసింది. 2021లో లోకల్ బాడీ ఎన్నికలు కూడా జరిగాయి.

అలాంటిది ఇపుడు కొత్త పార్టీ అయినట్లుగా గుర్తు తెలియకపోవడం అంటే ఆలోచించాల్సిందే అంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పార్టీ గుర్తుని జనాల మనసులో పెట్టకపోతే ఆసలుకే ఎసరు అన్నది వాస్తవం. మరి ధర్మాన డైరెక్షన్ మేరకు క్యాడర్ ఎలా జనంలోకి గుర్తుకు తీసుకెళ్తారో చూడాల్సి ఉంది.

క్రెడిట్ కార్డు బిల్లు అధికంగా చెల్లిస్తున్నారా?

క్రెడిట్ కార్డు వినియోగదారుల్లో కొందరు ఆ నెల చెల్లించాల్సి బిల్లు కంటే ఎక్కువ మొత్తం పే (%ూజవతీజూఖఎఎవఱ్%) చేస్తుంటారు. తదుపరి నెల ఎక్కువ మొత్తంలో చెల్లింపులు జరపాల్సిన సందర్భాల్లో క్రెడిట్ లిమిట్‌లో ఇబ్బందులు రాకుండా ఈ పని చేస్తుంటారు. కానీ, ఇకపై అలా కుదరదు. ఒకవేళ మీరు బిల్లు మొత్తం కంటే అధికంగా చెల్లిస్తే బ్యాంకులు ఆ మొత్తాన్ని మీకు తిరిగి చెల్లించేస్తాయి.

క్రెడిట్ కార్డు యూజర్లలో ఎక్కువ మంది బిల్లు చెల్లించాల్సిన మొత్తాన్నే పే చేస్తారు. కొందరైతే మినిమమ్ బిల్లు మాత్రమే పే చేస్తుంటారు. కొందరు మాత్రం అధికంగా బిల్లు పే చేస్తుంటారు. దీనివల్ల మనీలాండరింగ్, మోసాలు జరుగుతున్నట్లు బ్యాంకులు గుర్తించాయి. అందుకే ఈ నిబంధన తీసుకొచ్చాయి. ముఖ్యంగా విదేశీ కొనుగోళ్లను ఈ నిబంధన నివారిస్తుంది. ఖాతాల్లో కొట్టేసిన సొమ్మును మోసగాళ్లు క్రెడిట్ కార్డులకు తరలిస్తున్నారని, తద్వారా విదేశీ లావాదేవీలకు వినియోగిస్తున్న ఉదంతాలను బ్యాంకులు గుర్తించాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు ఈ నిర్ణయానికి వచ్చాయి.

బ్యాంకు ఖాతాలో డబ్బులేవా..? అయినా యూపీఐ చెల్లింపులు చేయొచ్చు

ఇప్పటికే కొన్ని బ్యాంకులు బిల్లు మొత్తం కంటే అధికంగా చెల్లించకుండా నివారిస్తున్నాయి. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ వంటి బ్యాంకులు తమ యాప్‌ల ద్వారా బిల్లు కంటే అధిక మొత్తం చెల్లించకుండా తమ కస్టమర్లను నిలువరిస్తున్నాయి. ఇతర మార్గాల ద్వారా బిల్లు మొత్తం కంటే అధికంగా చెల్లించినా ఆ మొత్తాన్ని నిర్దేశిత గడువులోగా బ్యాంకులు తిరిగి చెల్లించనున్నాయి. ఒకవేళ క్రెడిట్ లిమిట్ కావాలంటే ఏదైనా వస్తువును కొనుగోలు చేసిన తర్వాత వెంటనే చెల్లింపులు చేసుకుని, మరుసటి కొనుగోళ్లకు ఆ లిమిట్ వినియోగించుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి.

మెరుగైన వైద్యం అందించే దిశగా కార్యక్రమాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): జిల్లా వాసుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ, ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభోపన్యాసం చేశారు.

వైద్య కళాశాల తో జిల్లా వాసులకు మరింతగా మెరుగైన వైద్యం అందడంతో పాటు విద్యార్థులకు రాష్ట్రంలో మొత్తం 2550 మెడికల్ సీట్లు అందుబాటులో కి వచ్చాయని, దీనితో మరింత మంది పేద విద్యార్థులకు మేలు చేకూరుతుందని తెలిపారు.

విజయనగరం మెడికల్ కళాశాలలో ఈ ఏడాదే తరగతులు మొదలు పెట్టినందువల్ల, ఇప్పటికే మొదటి బ్లాక్, హాస్టల్ బ్లాక్ పూర్తయ్యాయని అన్నారు. ఈ డిసెంబర్ నాటికి మొత్తం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

22 డిపార్ట్మెంట్స్ లో 174 పోస్ట్ లను కూడా మంజూరయ్యాయని అన్నారు.

ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఈ రోజు నుండే ఇంటింటి సర్వే ప్రారంభం అవుతోందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ చేయడం జరిగిందని తెలిపారు.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య కళాశాలను మంజూరు చేసినందుకు జిల్లా వాసుల తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ విమానాశ్రయంలో సీఎం జగన్‌కి ఘన స్వాగతం పలికిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి నేడు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికారు.

పర్యావరణహితంగా వినాయకచవితి జరుపుకుందాం

విజయనగరం: నీటిలో సులభంగా మట్టి విగ్రహాలను మాత్రమే పూజకు వినియోగించడం ద్వారా పర్యావరణహిత వినాయకచవితిని జరుపుకుందామని కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ సరిత ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గణేశ్ నవరాత్రి వేడుకల సందర్భంగా పర్యావరణానికి హాని కలుగనిరీతిలో వినాయక చవితి పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకొనేందుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పలు సూచనలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఏ వినాయక విగ్రహాల తయారీలో సహజమైన రంగులనే వినియోగించాలని, కాలుష్య కారకమైన ఆయిల్ పెయింట్లు, రసాయన రంగులను వినియోగించవద్దని కోరారు.

ఏ వినాయక విగ్రహాల తయారీ, అలంకరణ, పూజలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించవద్దని సూచించారు.

ఏ గణేష్ నిమజ్జనానికి ముందుగా పత్రి, పూలు, మొదలైనవి వేరుచేసి కంపోస్టు తయారీలో వినియోగించవచ్చన్నారు.

ఏ గణేశ్ ప్రతిమల నిమజ్జనానికి ముందు ప్లాస్టిక్, కరగని ఆభరణాలను తొలగించడం మరవొద్దని కోరారు. ఏ విగ్రహాలను ఎవరి ఇళ్లలో వారు ఒక బకెట్ నీళ్లలో కరిగిపోయేలా చూడాలని కోరారు.

ఏ జలాశయాల్లో మట్టి విగ్రహాలకు మాత్రమే స్థానం కల్పించాలని, జలచరాలు, వన్యప్రాణులు, పక్షులకు ఈ ప్రకృతిలో ఆరోగ్యంగా సంచరించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్లాస్టిక్ వినియోగాన్ని వదిలిపెట్టి మీ బిడ్డల ఉజ్జ్వల భవిష్యత్తుకోసం స్వచ్ఛమైన ప్రకృతిని ప్రసాదించాలని సూచించారు.

ఏ లౌడ్ స్పీకర్లు అధిక ధ్వనితో ఉపయోగించవద్దని, తద్వారా పరిసర ప్రజానీకానికి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు.

నగరంలో నాలుగు కూడళ్లలో మట్టి విగ్రహాలు విక్రయం

వినాయకచవితి సందర్భంగా నగరంలో ఐదువేల మట్టి వినాయక విగ్రహాలను విక్రయానికి అందుబాటులో వుంచుతున్నట్టు కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి నగరంలో ఐదు కూడళ్లలో ఈ విగ్రహాలు విక్రయిస్తామన్నారు. 1) ఆర్టీసీ కాంప్లెక్సు 2) పైడితల్లమ్మ అమ్మవారి గుడిదగ్గర (మూడు లాంతర్ల కూడలి) 3) కలెక్టర్ ఆఫీసు వద్ద 4) రైతుబజారు కూడలి (దాసన్నపేట) 5) న్యూపూర్ణ జంక్షన్‌లలో విగ్రహాలను విక్రయించడం జరుగుతుందన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

ఆకతాయులను, అడ్డగోలు వాహనాలను అరికట్టాలి

మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ): సాయంత్రం స్కూల్లు, కాలేజీలు వదిలితే చాలు ద్విచక్రవాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసే ఆకతాయుల హడావిడి పెరుగుతుంది. ప్రధాన రోడ్లపై సైకిల్ మీద వెళ్లే బాలికలను ఈ ఆకతాయులు సందుల్లో నుండి రావటం వారిని వెంటబడించటం నిత్యకృత్యామయిందని పలువురు తలిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇలా తిరిగే ఆకతాయుల యాక్టివా, మోటార్ సైకిళ్ళకి నెంబర్ ప్లేట్లు లేనివికూడా ఉండటం, పోలీస్ స్టేషన్ ముందునుండి వెళుతున్నామనే భయం లేకుండా ముగ్గురు ఆకతాయులు నిభందనలు అతిక్రమించటమేకాకుండా అత్యంత వేగంతో తొలడం తో బాలికలు బేంబేలు ఎత్తుతున్నారు. యదేచ్ఛగా ముగ్గురు నెంబరు లేని బళ్ళపై అతివేగంగా వెళ్లటం నిత్యం కరుగుతూనే ఉందని అయితే నివారించే వారు లేకపోవటంతో ఆకతాయుల ఇష్టారాజ్యంగా మారిందని ఆవేదన. కనుక ఈ విషయంలో పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుని సాయంత్రం వేళల్లో నిఘా వేసి ప్రతి సెంటర్ లలో వున్నా ట్రాఫిక్ పోలీసులు వాహనాలకు నెంబర్లు లేకుండాను, ముగ్గురు ఆకతాయుల అతివేగంగా అడ్డదిద్దంగా వెళ్లే వాహనాలను అడ్డుకుని వారి అడ్డగోలు చర్యలు అరికట్టాలని పలువురు విద్యార్థినులు, తల్లీ తండ్రులు పోలీస్ లను కోరుతున్నారు

ఉద్యోగుల గ్రీవెన్స్ కు 3 దరఖాస్తులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కు 3 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి దరఖాస్తులు స్వీకరించారు. నెలలో ప్రతి 3వ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమానికి మూడు దరఖాస్తులు వచ్చాయి.

చంద్రబాబుకు సంఘీభావంగా మూడో రోజు రిలే నిరాహారదీక్ష

మూడో రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్ష

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ కేంద్రమైన తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చంద్రబాబుకి తోడుగా మేము సైతం అంటూ చేస్తున్న రిలే నిరాహారదీక్ష శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న రాంబిల్లి మండలాధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై అక్రమ అరెస్ట్ సరికాదని స్కిల్ డెవలప్మెంట్ పేరుతో అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. చంద్రబాబు బస్సు యాత్ర,లోకేష్ పాదయాత్ర మూడలేక, వారికి వస్తున్న స్పందనను ఓర్వలేక ఈ అక్రమ అరెస్టులు చేయించారని, బాబు జైలు నుంచి కడిగిన ఆణిముత్యంలా బయటకి వస్తారని బాబుతో తామంతా వున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దూలి రంగనాయకులు,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి కొసిరెడ్డి ప్రసాద్,మాజీ ఎంపీటీసీ సి.హెచ్.దేముడు, మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు రూ.4 లక్షల ఆర్థిక సాయం

విజయనగరం: ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి శుక్రవారం విజయనగరం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బాధితులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. దారిద్ర్య రేఖకు దిగువ కుటుంబాలకు చెందిన వారమని వైద్యానికి, చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం కావాలని విన్నవించుకున్నారు. వారి సమస్యలను ముఖ్యమంత్రితో మొర పెట్టుకున్నారు. ఆయన బాధితుల సమస్యలను ఓపికగా విని వారితో కాసేపు మాట్లాడారు. వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. బాధితుల్లో ఒకరు ముఖ్యమంత్రిని చూడగానే బోరున విలపించగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి బాధితుడి భుజంపై చేయి వేసి ఓదార్చారు. ఏం కాదులే మేమున్నామని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వైద్య కళాశాల ప్రారంభోత్సవం అనంతరం తిరుగు పయనంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రిని గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పూసపాటిరేగ గ్రామానికి చెందిన చిన్నారి తొంపల లేఖన, గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన బోన్‌మేరో వ్యాధిగ్రస్తుడైన దూరి భానుప్రసాద్, శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం దేరశం గ్రామానికి చెందిన పోలియో వ్యాధిగ్రస్తుడు పిల్లా శంకరరావు, అనుకోని ప్రమాదంతో పీల్ ఫైర్ కు పరిమితమైన సి.శిగడాం మండలం నిద్దాం గ్రామానికి చెందిన చౌదరి గణేశ్ కలిశారు. సహాయాన్ని అభ్యర్థించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున నలుగురికీ రూ.4 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు. మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

నిమిషాల వ్యవధిలో చెక్కులు సిద్ధం చేసిన కలెక్టర్

రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన అనారోగ్య బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్ర కృషి చేశారు. కలెక్టరేట్ ఏవోకు స్వయంగా ఫోన్ చేసి నిమిషాల వ్యవధిలో చెక్కులు సిద్ధం చేయించి హెలిప్యాడ్ వద్దకు రప్పించారు. అక్కడికక్కడే ఆమె సంతకాలు చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించేందుకు ప్రయత్నించగా... నీ చేతుల మీదుగానే ఇచ్చేయ్ తల్లి అని ముఖ్యమంత్రి చిరునవ్వుతో చెప్పారు.

రూ.4 లక్షల విలువ గల చెక్కుల అందజేత

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి సమస్యలు విన్నవించుకున్న అనారోగ్య బాధితులు తొంపల లేఖన, దూరి భానుప్రసాద్, పిల్లా శంకర రావు, చౌదరి గణేశ్ లకు జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ చేతుల మీదుగా ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున రూ.4 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయ, సహకారాలు పూర్తిగా అందిస్తామని ఈ సందర్భంగా బాధితులకు జడ్పీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ చెప్పారు. వారిలో మనో ధైర్యం నింపి వారితో బృంద ఫోటో దిగారు.

రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, వెలమ కార్పొరేషన్ ఛైర్పర్సన్ నెక్కల నాయుడు బాబు, డీసీహెచ్ ఎస్ డా. గౌరీ శంకర్, ఆర్ఎంఓ శ్రీ కో-ఆర్డినేటర్ డా. అప్పలరాజు, భోగాపురం, తెర్లాం ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ స్పోర్ట్స్ కోటాలో అక్షయకి మెడికల్ సీట్

అభినందనలు తెలిపిన నౌడ విజయ్ కుమార్ ,తైక్వాండో శ్రీను

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఫెన్సింగ్ క్రీడలో రాణించిన జిల్లాకి చెందిన గురుగుబెల్లి అక్షయకి స్పోర్ట్స్ కోటాలో మెడికల్ సీటు వరించింది.గుంటూరు మెడికల్ కాలేజీలో సీటు దక్కించుకుంది. 2023-24 విద్యా సంవత్సరానికి సంబందించి డా .వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ రెండవ విడత సీట్ల కేటాయింపు జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో ఫెన్సింగ్ క్రీడలో రాణించిన గురుగుబెల్లి అక్షయకి గుంటూరు మెడికల్ కళాశాలలో సీటు కేటాయించారు. శ్రీకాకుళం జిల్లాకి చెందిన గురుగుబెల్లి అక్షయ గత కొన్నేళ్ళుగా ఫెన్సింగ్ క్రీడలో టౌన్ హాల్ కేంద్రంగా ఎస్ఐఎస్ కోచ్ జోగిపాటి వంశి శిక్షణలో శిక్షణను పొందింది. జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోని వివిద విభాగాలలో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటింది. పలుమార్లు జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకి ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపికై అక్కడి పోటీలలో కూడా పాల్గొంది. శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అక్షయను అన్ని విదాలుగా ప్రోత్సహించింది. గురుగుబెల్లి అక్షయ తండ్రి గురుగుబెల్లి ప్రసాద్ ప్రస్తుతం కళింగపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ లో పి.సిగా పనిచేస్తుండగా తల్లి చీపురుపల్లి మండలం మెట్టపల్లి హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. అక్షయను తల్లితండ్రులు ఇద్దరూ కూడా స్పోర్ట్స్ లో రాణించాలని అన్ని విదాలుగా సహాయసహకారాలను అందజేసారు. ఫెన్సింగ్ క్రీడలో రాణించిన గురుగుబెల్లి అక్షయకి స్పోర్ట్స్ కోటాలో మెడికల్ సీటు దక్కడం పట్ల శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు వైశ్యరాజు మోహన్ ,బలభద్రుని రాజా,గిడుతూరి వెంకటేశ్వరరావు,ఎం.సుధీర్ వర్మ సంపతిరావు నాయుడు , బెవర జ్యోతి ప్రసాద్ ,జామి కిరణ్ డి.భవానీ,ఎన్ ఐస్ కోచ్ జోగిపాటి వంశి తదితరులంతా కూడా హర్షం వ్యక్తం చేసారు.

ఏపీలో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించిన సిఎం జగన్మోహన్ రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్న ఏఎంసీ విద్యార్థులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ఒకే రోజు ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. విజయనగరంలో జరిగిన కార్యక్రమంలో సిఎం జగన్మోహన్ రెడ్డి నేరుగా పాల్గొనగా మిగిలిన ప్రాంతాల్లో వర్చువల్‌గా ప్రారంభించారు. విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. విజయనగరంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజ్ విద్యార్థిని , విద్యార్థినులు ఏఎంసీ ప్రాంగణం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం , అదేవిధంగా ఐదు కాలేజల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం మెడికల్ రంగంలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో విప్లవాత్మకంగా ఉన్నాయని, వైద్య విద్యార్థులకు ఎంతో మేలు చేసే విధంగా ఉన్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్ , ఇన్చార్జి ప్రిన్సిపల్ డా. మన్మధరావు, ఎస్సీఎం డా. కృష్ణవేణి, పలు వైద్య విభాగాల హెచ్ఓడీలు, వైద్యులు , విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి ఉద్యోగుల గ్రీవెన్స్ కు నాలుగు ఫిర్యాదులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఉద్యోగుల గ్రీవెన్స్ కు నాలుగు ఫిర్యాదులు అందాయని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ ఎస్ ఎస్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ ఆదేశాలతో జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జివిఎంసి అధికారులు గ్రీవెన్స్ నిర్వహించడం జరిగిందని అదనపు కమిషనర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివిఎంసి ప్రధాన కార్యాలయానికి సంబంధించి రెండు ఫిర్యాదులు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించి ప్రభుత్వ నిబంధన ప్రకారం జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, డి డి హెచ్ దామోదరావు, జెడి అమృత విజయభారతి, ఎఫ్ ఏ %ఉ% ఏవో మల్లికార్జున, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, డిసిఆర్ ఫణిరాం, ఏవో ఎడ్మిన్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

విఎంఆర్డిఏ పరిధిలో ప్రవేశ రుసుములు చెల్లింపులు డిజిటలైజేషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విఎంఆర్డిఏ పరిధిలో నిర్వహిస్తున్న పార్కులు, మ్యూజియం లు తదితర ప్రదేశాలలో ప్రవేశ రుసుములు చెల్లింపులు డిజిటలైజేషన్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం ఉదయం విఎంఆర్డిఏ కార్యాలయంలో ప్రవేశ రుసుముల చెల్లింపుల అంశంపై విఎంఆర్డిఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విఎంఆర్డిఏ పరిధిలో ఉన్న అన్ని పార్కులు ,మ్యూజియం , ఎయిర్ స్ట్రిప్ , కురుసుర సబ్మెరిన్ లలో ఉన్న ప్రవేశ రుసుముల టిక్కట్ల విధానము లో మార్పులు చేస్తూ కొత్త విధానానికి నాంది పలికినట్లు తెలిపారు .ఇక నుండి ప్రవేశ రుసుమును చెల్లించుటకు డిజిటలేషన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలియజేసారు. ప్రవేశ టిక్కట్లను ఆఫ్లైన్ ద్వారా ,యూ పి ఐ ద్వారా గాని లేక డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు ద్వారా చెల్లించవచ్చు అని తెలియచేసారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్. రవీంద్ర, సెక్రటరీ రంగయ్య, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు మేనేజర్ సత్యన్నారాయణ, బ్యాంక్ ఏరియా హెడ్ కె.కామేష్ పాల్గొన్నారు.

'యశోభూమి' ఒకటో దశ ను సెప్టెంబర్ 17 వ తేదీన న్యూ ఢిల్లీ లోని ద్వారక లో దేశ ప్రజల కు అంకితం చేయనున్న ప్రధాన మంత్రి

విజయవాడ, (పీఐబీ): 'యశోభూమి' గా పిలిచేటటువంటి ఇండియా ఇంటర్ నేషనల్ కన్ వెన్షన్ ఎండ్ ఎక్స్ పో సెంటర్ (ఐఐసిసి) యొక్క ఒకటో దశ ను 2023 సెప్టెంబర్ 17 వ తేదీ న ఉదయం 11 గంటల కు న్యూ ఢిల్లీ లోని ద్వారక లో దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు. ప్రధాన మంత్రి ద్వారక సెక్టార్ 21 నుండి క్రొత్త మెట్రో స్టేషన్ అయిన 'యశోభూమి ద్వారక సెక్టార్ 25' వరకు విస్తరణ పనులు జరిగిన దిల్లీ ఎయర్ పోర్ట్ మెట్రో ఎక్స్ ప్రెస్ మార్గాన్ని కూడా ప్రారంభించనున్నారు.

దేశం లో నమూనేశాల ను మరియు ప్రదర్శనల ను నిర్వహించడాని కి ఒక ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాల వసతి ని కలిగి ఉండాలన్న ప్రధాన మంత్రి యొక్క దార్శనికత ద్వారక లో 'యశోభూమి' కార్యకలాపాల ను మొదలు పెట్టడం తో సాకారం నెరవేరనుంది.

మొత్తం 8.9 లక్షల చదరపు మీటర్ లకు పైబడిన ప్రాంతాన్ని విస్తీర్ణం తో, 1.8 లక్షల చదరపు మీటర్ ల బిల్టప్ ఏరియా తో ఉన్న 'యశోభూమి' ప్రపంచం లోనే అతి పెద్దదైన ఎమ్ఐసిఇ (మీటింగ్, ఇన్ సెన్ టివ్స్, కాన్ఫరెన్సెస్ ఎండ్ ఎగ్జిబిషన్స్) నదుపాయాలు అమరిన ప్రదేశం గా పేరు తెచ్చుకోనుంది.

5,400 కోట్ల రూపాయల వ్యయం తో అభివృద్ధి పరిచిన 'యశోభూమి' ఒక భవ్యమైన కన్ వెన్షన్ సెంటర్, అనేక ఎగ్జిబిషన్ హాల్స్, తదితర నదుపాయాల ను కలిగి ఉంది.

73 వేల చదరపు మీటర్ ల విస్తీర్ణం లో నిర్మాణం పూర్తి అయిన కన్ వెన్షన్‌సెంటర్ లో ప్రధాన సభా భవనం, గ్రాండ్ బాల్ రూమ్ లతో పాటు, మొత్తం 11,000 మంది ప్రతినిధుల కు బస ఏర్పాటులు ఉన్న 13 నమూనే గదులు సహా, 15 కన్ వెన్షన్ రూమ్స్ ఉన్నాయి. ఈ కన్ వెన్షన్ సెంటర్ లో దేశం లోనే అతిపెద్దది అయినటువంటి ఎలేఇది మీడియా హంగును కూడా అమర్చడమైంది. కన్ వెన్షన్ సెంటర్ లోని ప్లీనరీ హాల్ లో దాదాపు 6,000 మంది అతిథుల ఆసీనుల అయ్యేందుకు ఏర్పాటులు చేయడమైంది. ఇక సభా భవనం లో అత్యంత నవీనమైన, స్వయం చాలిత సీటింగ్ సిస్టమ్స్ ఉన్నాయి. అవి అయితే, చదువైన ఒక ప్రతిభలం గానో, లేదా రకరకాల సీటింగ్ శ్రేణుల లో కూడిన అంచెలెవరీ ఆడిటోరియమ్ తరహాలోనో మారిపోగలుగుతాయి. సభా భవనం లో ఉపయోగించిన కలప నేలలు మరియు శబ్ద గ్రహణ ప్రత్యేకత కలిగిన గోడలు, సందర్శకుని కి ప్రపంచశ్రేణి అనుభూతి ని పంచగలవు. పూలకేరల వంటి కప్పు ను కలిగిన గ్రాండ్ బాల్ రూమ్ సుమారు 2,500 మంది అతిథుల కు వీడ ను ఇవ్వగలుగుతుంది. దీనిలో 500 మంది ప్రజలు కూర్చొని గలిగేందుకు అనువైన ఆరుబయలు ప్రాంతం కూడా అనుబంధం గా ఉంది. 13 మీటింగ్ రూమ్ లు ఎనిమిది అంతస్తుల లో విస్తరించి ఉన్నాయి, తత్ఫలితం గా విధవిధాలైన నమూనేశాల ను ఇక్కడ నిర్వహించుకోవచ్చును.

'యశోభూమి' లో ప్రపంచం లోనే అతిపెద్దదైన ఎగ్జిబిషన్ హాల్ సరసన దేనే ఒకఎగ్జిబిషన్ హాల్ కూడా కొలువుదీరింది. 1.07 లక్షల చదరపు మీటర్ ల మేరకు నిద్దమైన ఎగ్జిబిషన్ హాల్స్ ను, ప్రదర్శన లను, ట్రేడ్ ఫేర్స్ లను మరియు వ్యాపార ప్రధానమైన కార్యక్రమాల ను నిర్వహించడాని కి ఉపయోగించనున్నారు. ఈ హాల్స్ కు ఒక వైభవోపేతమైనటువంటి ఫాయర్ ఉంది. దీని కప్పును రాగి తో రూపొందించారు, ఇది లోనికి వచ్చే కాంతి ని పడకడుతుంది. ఫాయర్ లో భాగం గా ప్రసార మాధ్యాల కు కేటాయించిన గదులు, వివిధ లాంజ్ లు, సామానుల ను దాచి ఉంచుకొనేందుకు తగిన సౌకర్యాలు, సందర్శకుల కు సమాచారాన్ని ఇచ్చేందుకు ఉద్దేశించిన కేంద్రం, టికెటింగ్ తదితర నదుపాయాల ను కట్టారు.

'యశోభూమి' లో సందర్శకులు తిరుగాడే ప్రాంతాలు అన్నిటినీ ఏ విధం గా రూపుదిద్దారంటే, కన్ వెన్షన్ సెంటర్ లు బయటి ప్రాంతం తో సంధానం అయి ఉంటాయి. ముగ్గుల ను పోలిన నమూనాల తో తెరాజో నేలలు, శబ్దాన్ని వినవడనీయనటువంటి మెటల్ సిలిండర్ లు, కాంతులీనే గోడలు, ఎటు చూసినా భారతీయ సంస్కృతి ని కళ్ళకు కట్టే వస్తు సామగ్రి ఇక్కడి అకర్షణల లో కొన్నిగా ఉన్నాయి.

వ్యర్థ జలాల ను 100 శాతం తిరిగి ఉపయోగించుకొనేటటువంటి వ్యర్థ జల శుద్ధి వ్యవస్థ, వానపిని నిలవ కు తగిన ఏర్పాట్ల తో 'యశోభూమి' దీర్ఘకాలం పాటు దృఢం గా నిలచి ఉండేటట్లు గా తయారు అయింది. ఈ ప్రాంగణాని కి సిఐఐ యొక్క ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) ప్లాటినమ్ సర్టిఫికేషన్ ను అందించింది.

సందర్శకుల భద్రత్తే 'యశోభూమి' లో హై టెక్ సెక్యూరిటీ వ్యవస్థ ను పొందుపరచడం. 3,000 లకు పైగా కార్ లను నిలిపి ఉంచేందుకు అండర్ గ్రౌండ్ కార్ పార్కింగ్ ను 100 కు పైగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ పాయింట్ లతో నిర్మించడమైంది.

'యశోభూమి ద్వారక సెక్టర్ 25' పేరు గల ఒక క్రొత్త మెట్రో స్టేషన్ ను ప్రారంభిస్తున్నందువల్ల దిల్లీ ఎయర్ పోర్ట్ మెట్రో ఎక్స్ ప్రెస్ మార్గాని కి 'యశోభూమి' సైతం జత పడనుంది. ఈ క్రొత్త మెట్రో స్టేషన్ కు మూడు నట్ వే లు ఉంటాయి - వాటిలో 735 మీటర్ ల పొడవైన నట్ వే ఈ స్టేషన్ ను ఎగ్జిబిషన్ హాల్స్ తో, కన్ వెన్షన్ సెంటర్ తో మరియు సెంటర్ ఎరీనా తో కలుపుతుందిటి మరొక నట్ వే ద్వారక ఎక్స్ ప్రెస్ వే లోని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల ను కలుపుతుందిటి కాగా, మూడో నట్ వే మెట్రో స్టేషన్ ను 'యశోభూమి' యొక్క రాబోయే కాలం లో కొలువుదీరే ఎగ్జిబిషన్ హాల్స్ తాలూకు ఫాయర్ ను కలుపుతుంది.

ఎయర్ పోర్ట్ ఎక్స్ ప్రెస్ మార్గం లో రాకపోకలు జరిపే మెట్రో రైళ్ళ వేగాన్ని ఇప్పుడున్న గంట కు 90 కిమీ నుండి గంట కు 120 కిమీ కి దిల్లీ మెట్రో పెంచనుంది. ఫలితం గా ప్రయాణ కాలం తగ్గుతుంది. 'న్యూ ఢిల్లీ' నుండి 'యశోభూమి ద్వారక సెక్టర్ 25' వరకు మొత్తం యాత్రా సమయం దాదాపు గా 21 నిమిషాల సేపు ఉంటుంది.

జివిఎంసి క్రికెట్ జట్టు ఘన విజయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విడిసిఎ-బి మైదానంలో శుక్రవారం జరిగిన జివిఎంసి, పోర్ట్ జట్ల మధ్య వీడిసిఎ ఇన్విట్యూషన్స్ ఫుల్ సి మ్యాచ్లో జివిఎంసి జట్టు 71 పరుగుల తేడాతో విజయం సాధించింది జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు తెలుపుతూ జివిఎంసి జట్టు మేనేజర్ సన్నిని అభినందించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మొదటగా బ్యాటింగ్ చేసిన జివిఎంసి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 153 పరుగుల చేసిందన్నారు. జివిఎంసి తరపున ప్రశాంత్ 21, సుబ్రమణ్యస్వామి 34 పరుగులు చేశారని తెలిపారు. పోర్టు జట్టు తరపున వెంకట రమణ, శ్రీ రాం, శ్రీనివాస రెడ్డి తలో రెండు వికెట్లు సాధించారన్నారు.

అనంతరం బరిలోకి దిగిన పోర్ట్ జట్టు 17.1 ఓవర్లలో కేవలం 82 పరుగులు మాత్రమే చేసి అంతా అల్ అవుట్ అయ్యారని తెలిపారు. జివిఎంసి తరపున సుబ్రమణ్యస్వామి, అనిల్ 3 వికెట్లు చొప్పున, కెప్టెన్ శివ ప్రికాద్ 2 వికెట్లు చొప్పున తీసి జివిఎంసి విజయంలో ముఖ్య భూమిక వహించారు.

జీవిఎంసిలో ఘనంగా నిర్వహించిన ఇంజనీర్స్ డే

ఇంజనీర్లను సత్కరించిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ప్రగతికి పునాదులు ఇంజనీర్లే అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీరింగ్ పితామహుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ భారత సాంకేతిక రంగానికి కలికితురాయి, క్రమశిక్షణకు పట్టుదలకు జీవనసాక్షి ఎన్నో ప్రాజెక్టుల రూపశిల్పి సుప్రసిద్ధ ఇంజనీరింగ్ ఏతామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య మనకు ఆదర్శప్రాయుడైనాడని పేర్కొన్నారు. నదులపై అనేక ఆనకట్టలు, వంతెనలు కట్టి సీటిపారుదల, తాగునీటి పథకాలను ద్వారా జల వనరులను సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరుపొందిన మహోన్నత వ్యక్తి అన్నారు. ప్రతి ఇంజనీరు అంతటి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జివిఎంసి ప్రధాన ఇంజనీర్ తో పాటు పర్యవేక్షక ఇంజనీర్ల నుండి సహాయక ఇంజనీర్ల వరకు మేయర్ సన్మానించారు.

పర్యావరణ హితమైన మట్టి వినాయక ప్రతిమలనే పూజకు వినియోగించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఈ నెల 18వ తేదీన వినాయక చవితి పండగను పురస్కరించుకొని ప్రజలందరూ పర్యావరణహితమైన మట్టివినాయక ప్రతిమలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున విజ్ఞప్తి చేసారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మట్టివినాయక ప్రతిమల స్టాల్ ను (ఉచితంగా పంపిణీ) జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ నిబ్బందికి మరియు ఇతరులకు మట్టి వినాయక ప్రతిమలను జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరు వినాయక చవితి పూజకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలన్నారు. ఇది పూర్తిగా పర్యావరణ హితమైనవని, నిమజ్జనం గావించిన పుదు నీరు కలుషితం కాదని, మట్టిలో కలిసిపోవడం జరుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు ఇతర పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలలో కెమికల్ మిళితమై ఉంటాయని, కాబట్టి వాటిని మన చినపుదు నీరు, మట్టి కలుషితమై జీవులకు హాని కలుగజేస్తాయన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. 6వేల మట్టి వినాయక ప్రతిమలను ఏసిబి వారు తయారు గావించి జిల్లాలో నాలుగు చోట్ల (1. ఎం.వి.పి. రైతు బజార్, 2. జిల్లా పరిషత్ జంక్షన్, 3. సెంట్రల్ పార్కు జి.వి.ఎం.సి కార్యాలయం దగ్గర 4. అక్కయ్యపాలెం రైతు బజారు) లో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ కొరకు అందుబాటులో ఉంచిందన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్, డి ఆర్.ఓ కె. మోహన్ కుమార్, ఏ.ఏ.బోర్డు ఇ ఇ నాగిరెడ్డి, సమాచార శాఖ జాయింట్ డైరక్టర్ వి. మణిరామ్, కలెక్టరేట్ సిబ్బంది. పాల్గొన్నారు.

వినాయక మండపాలు ఏర్పాటుకు పోలీసు అనుమతులు తప్పనిసరి

నర్సీపట్నం, (విశాఖ సమాచారం): వినాయక చవితి పండిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా పోలీసు అనుమతులు పొందాలని నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులలో పాటు నిబంధనలు పాటించాలన్నారు. వినాయకదేవితి పండిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు పోలీస్ స్టేషన్‌లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి సమర్పించి అనుమతి పొందాలన్నారు. ప్రైవేట్ లేదా పంచాయతీ సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రైవేటు స్థలమైతే స్థల యాజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వినాయక పండిళ్ళు గాని, విగ్రహం పెట్టె ప్రదేశం గాని రోడ్లపై ఉండరాదని, వాహన రాకపోకలకు అంతరాయం కలుగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతిష్టించనున్న వినాయక విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, నిమజ్జన ప్రదేశము, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖలు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పండిళ్ళు, మండపాల వద్ద ఇసుక మరియు నీళ్ళ డ్రమ్ములను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలలో దీపారాధనల వలన ఎలక్ట్రికల్ పార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదాలు సంభవించకుండా గుర్తింపు పొందిన ఎలక్ట్రీషియన్ చేత విద్యుత్ వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలన్నారు. పండిళ్ళు, మండపాలు వద్ద శబ్ద కాలుష్య క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనలు- 2000 ప్రకారం నివాస సముదాయాల పరిసరాలలో పగలు 55, రాత్రి 45 డెసిబల్స్‌కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లకు అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎటువంటి అనుమతులు ఉండవన్నారు. రాత్రి సమయాలలో విలువైన వస్తువులను మండపాలలో పెట్టరాదని, మండపాల వద్ద భద్రత కొరకు అర్హనైజింగ్ కమిటీ వారు విధిగా కాపలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేవిడా డిజె బాక్సులు పెట్టరాదన్నారు. అదే విధంగా మండుగుండు సామగ్రిని ఏల్పడం వంటివి చేయకూడదని చెప్పారు. పండిళ్ళ వద్ద, ఊరేగింపు సమయాలలో అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా, మద్యం లేదా మత్తు పదార్థాలు వంటివి తీసుకోకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన, ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనకు కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గము లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లైసెన్స్, అనుభవం వున్న వ్యక్తిని నిమజ్జనానికి వెళ్ళి వాహన చోదకుడిగా నియమించుకోవాలని, సదరు వాహనంపై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు, చిన్న పిల్లలు, మైనర్లు ఉండకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.

జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ ఆహ్వానం

విశాఖ వెబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 వ తేదీన నిర్వహించనున్న వీడియో జర్నలిస్ట్ చిన్న మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ప్రముఖుల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖ వెబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 వ తేదీన జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతున్నది. ఈ టోర్నమెంట్ మన మిత్రుడు వీడియో జర్నలిస్టు అయిన కీ.శే చిన్న జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతున్నది.

జిల్లా స్థాయి జర్నలిస్టులు ఈ టోర్నమెంట్ పాల్గొని, చిన్న మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం చెయ్యాలని కోరుతున్నాము.

విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజ్ (మహారాణి పేట) మైదానంలో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది.

ప్రతి టీమ్ వారు తమ టీంలు ఈ నెల 16వ తేదీ లోపు ఇవ్వలని కోరారు. ఈ టోర్నమెంట్‌లో కేవలం జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు

చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రధానికి పోస్టు కార్డులు పంపిన తెదేపాశ్రేణులు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): టీడీపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై వైకాపా ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులుపై ప్రధానికి పోస్టు కార్డులు ద్వారా తెలియజేయాలని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపి ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం తుమ్మపాల మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న బాబు కాలనీలో తెలుగుదేశం పార్టీ మూడవరోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ టీడీపి జనసేన పొత్తుతో వైకాపా జగన్ రెడ్డి చిత్తు చిత్తు అవుతారని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని అన్నారు.నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులకు సహకరించిన ఐఏఎస్, ఐపీఎస్ లపై చర్యలు తీసుకోవాలని ప్రధానికి, రాష్ట్రపతికి పోస్టు కార్డులు రాశారు. ఈ సంధర్భంగా బాబుతో నేను సైతం అంటూ సంతకాలు చేశారు.జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని మంచి వారు జైలుకి వెళ్తున్నారని , అవినీతిని ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అంతకు ముందు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. వైకాపా వార్డు మెంబెర్ నుండీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పీకల వరకు స్కాంలలో కూరుకుపోయారని ఆరోపించారు.. టీడీపి, జనసేన పొత్తుతో ఇప్పటికే వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి అని అన్నారు.జగన్ రెడ్డి రహిత ఆంధ్రప్రదేశ్ కై టీడీపి, జనసేన పోరాటం చేస్తాయని అన్నారు.చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల గురించి ప్రజలకు వివరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కర్రి బాబి, మళ్ల సురేంద్ర, నడిపల్లి గణేష్, సేనపతి న్యరూపా, పచ్చికూర రాము, బొడ్డేడ జోగి నాయుడు, బొడ్డపు ప్రసాద్, పోలారపు త్రినాథ్,బత్తుల లక్ష్మి, కరణం శ్రీనివాసరావు, జనసేన నాయకులు దూలం గోపి, గంగుపాం జగదీష్, మళ్ళ శ్రీను, పాదా కామరాజు, పల్లెల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి, (విశాఖ సమాచారం): రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు, రాష్ట్ర డి.జి.పి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి , ఆదేశాల ప్రకారం, జిల్లా శుక్రవారం ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తమ కార్యాలయం లో జిల్లా పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పోలీసు సిబ్బంది, శాఖ పరమైన తమ సమస్యలను నేరుగా ఎస్పీ కి వినతులు ఇచ్చేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ముగ్గురు పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకోగా, ఎస్పీ మురళీకృష్ణ వారి విన్నవములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, వారి యొక్క సమస్యల వాస్తవాలను పరిశీలించి సమస్యలను పరిష్కారించవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776